


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 6 సంచిక: 01, పేజీలు - 08

గురువారం, జూన్ 25, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD






## మారకపోతే మార్చేస్తాం

### ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్

- ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్)పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు
- మారకపోతే ఇంఛార్జ్‌లను మార్చేస్తాం
- పది రోజుల పాటు నేతల పనితీరుపై నిఘా
- పేదల ఓటు హక్కులను కాపాడాలని పిలుపు

**హైదరాబాద్** తెలంగాణలో నేటి నుండి జరగనున్న ఓటర్ల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ లీడర్లు లైట్ తీసుకోవడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఎస్ఐఆర్ అనేది కేవలం సాంకేతిక ప్రక్రియ కాదని అది రాజకీయ, సామాజిక అంశమని ఆయన స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన అత్యవసర వర్చువల్ సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ జాతీయ నాయకులు మీనాక్షి నటరాజన్, సచిన్ సావంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌ల తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ కోసం కష్టపడి పనిచేయని నాయకులు ఎంతటి వారైనా సరే తమకు అవసరం లేదని కుండబద్దలు కొట్టారు.

సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల వారీగా కాంగ్రెస్ నేతల పనితీరుపై ఫైరయ్యారు. 'రాష్ట్రంలో ఎవరెవరు ఏం చేస్తున్నారో ఏయే నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ అవగాహన సదస్సులు ఎలా జరుగుతున్నాయో జిల్లాల వారీగా పక్కా సమాచారంతో కూడిన రిపోర్టు నా టేబుల్ మీద ఉంది. మేం పర్యవేక్షించడం లేదని ఎవరైనా అనుకుంటే పొరపాటే, ప్రతి ఒక్కరి యాక్టివిటీని మేం నోట్ చేసుకుంటున్నాం' అని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 4 అవగాహన సమావేశాలు నిర్వహిస్తే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ కేవలం 3 మీటింగులకే పరిమితమైందని ఆక్షేపించారు. కొత్తగూడెంలో బలహీనంగా ఉన్న బీజేపీ సైతం 8 సమావేశాలు పెట్టిందని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యంలో ఓట్లను తొలగించే కుట్రలు చేసే పార్టీలే రాష్ట్రవ్యాప్తంగా ఏకంగా 160 సమావేశాలు పెట్టుకుని ముందుంటే అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ నేతలు వెనుకబడి ఉండటంపై ఆయన తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా

2లో..

## కొత్త ఉద్యోగులతో సీఎం విజయ్

### ట్యాంజెడ్‌కో కొత్త ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేత




**చెన్నై** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఒక అధికారిక కార్యక్రమాన్ని తనదైన శైలిలో ఎంతో ఉత్సాహంగా, చిరస్మరణీయంగా మార్చారు. బుధవారం చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో 'ట్యాంజెడ్‌కో' (విద్యుత్ బోర్డు)కు కొత్తగా ఎంపికైన వారికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొందరు ఉద్యోగులు కోరిన సరదా విన్నపాలను ఆయన మన్నించి అక్కడి వారందరినీ ఆకట్టుకున్నారు. తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రాష్ట్ర విద్యుత్ శాఖకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి విజయ్ నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ క్రమంలో ఒక నూతన ఉద్యోగి తన కుటుంబ సభ్యులకు 'హాయ్' చెప్పాలని కోరగా, విజయ్ చిరునవ్వుతూ కెమెరా వైపు చూసి అభివాదం చేశారు.

మరొక అభ్యర్థి 'హార్ట్ సింబల్' చూపించమని కోరగా, ఆయన ఆ విన్నపాన్ని కూడా తీర్చారు. దీంతో సభ ప్రాంగణమంతా చప్పట్లు, కేరింతలతో సందడిగా మారింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం పార్టీ విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, ప్రస్తుతం ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించారు.

## రేవంత్ రెగ్యులర్ కాదు, రెన్యువల్

### - మళ్లీ అధికారంలోకి వస్తామన్న కేటీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)**దతెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. రెండున్నారేళ్ల పాలనా కాలం పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ టార్గెట్ గా కొత్త కార్యాచరణతో సిద్ధం అవుతున్నారు. అటు బీఆర్ఎస్ ముఖ్య నేతలు జిల్లాల వారీగా పర్యటనలు చేస్తున్నారు. రేవంత్ ప్రభుత్వం పైన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. బీజేపీ సైతం కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ సమయంలోనే మరో సారి సీఎం రేవంత్ లక్ష్యంగా కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా వైరల్ అవుతున్నాయి.

తెలంగాణ లో కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య రాజకీయం హోరా హోరీగా సాగుతోంది. ఢిల్లీ పర్యటన లో సీఎం రేవంత్ మెట్రో పైన కేంద్ర మంత్రులతో కీలక చర్చలు చేసారు. ఎస్ఐఆర్ అప్రమత్తత పైన పార్టీ నేతలు హెచ్చరికలు చేసారు. బీఆర్ఎస్ లక్ష్యంగా త్వరలో జరిగే గ్రేటర్ ఎన్నికల కోసం సీఎం రేవంత్ కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. కాగా, సీఎం రేవంత్ లక్ష్యంగా కేటీఆర్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేసారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని రెన్యువల్ సీఎం అని సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు.

2లో..

## పవన్ కళ్యాణ్ మాస్టర్ ప్లాన్

- నిర్మాణ సమాచార సేకరణ కమిటీల నియామకం
- జనసైనికులే కాబోయే నాయకులు!



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీలో భారీ సంస్థాగత పునర్వ్యవస్థీకరణకు అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. కేడర్ ఆధారిత బలమైన నాయకత్వ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యంగా, రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార

2లో..

## ఏపీలో పండని పంటలు లేవు.. దొరకని ఖనిజాలు లేవు

### - జొన్నగిరిలో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు



- ఏపీ ఒక రత్నగర్భ అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాయలసీమను రతనాల సీమగా మార్చడమే లక్ష్యమని వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా పలు పారిశ్రామిక ప్రాజెక్టుల వివరాలు వెల్లడి
- జూలై 3న కడప స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటన




**అమరావతి (ప్రశ్న న్యూస్)** బంగారు గనుల వేట అనగానే దేశంలో ఇప్పటివరకూ కర్నాటకలోని కేజీఎఫ్ (కోలార్ గోల్డ్ ఫీల్డ్స్) పేరే గుర్తొచ్చేది. కానీ, ఇకపై ఆ రికార్డులను తిరగరాస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగనుంది. ఒకప్పుడు కరవు కేకలతో అల్లాడిన కర్నూలు జిల్లా ఇప్పుడు దేశంలోనే ప్రైవేట్ రంగంలోనే అతిపెద్ద గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టుకు ప్రధాన వేదికగా అవతరించింది. కర్నూలు జిల్లా, తుగ్గలి మండలం పరిధిలోని జొన్నగిరిలో జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ప్రతిష్టాత్మక 'జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ ప్రాజెక్టు'ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కు కూడా సీఎం శంకుస్థాపన చేయడం విశేషం. జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు రూ. 405 కోట్ల భారీ పెట్టుబడితో ఈ సువర్ణ సామ్రాజ్యాన్ని నెలకొల్పాయి. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఏకంగా 1,500 ఎకరాల భూమిని కేటాయించగా, మొదటి దశలో 600 ఎకరాల్లో తవ్వకాలు జరిపేందుకు

2లో..

## హైదరాబాద్‌లో మ్యూల్ ఖాతాల గుట్టు రట్టు!

### - 15 కోట్ల లాభం అని రూ. 1.22 కోట్లు కొట్టేశారు!

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మీ ఫోన్ స్క్రీన్‌పై మీ అకౌంట్‌లో15.69 కోట్లు కనిపిస్తే మీ రియాక్షన్ ఏంటీ? కచ్చితంగా గాల్లో తేలిపోతారు కదా!కానీ కట్ చేస్తే ఆ అంకెలు కేవలం ఒక మాయ అని, సొంత డబ్బు మాయమైపోయిందని తెలిస్తే వచ్చే ఆ షాక్ వర్ణనాతీతం. సరిగా ఇలాంటి ఒక సినిమాటిక్ లెవల్ సైబర్ స్కామ్‌ను హైదరాబాద్ క్రైమ్ పోలీసులు ఛేదించారు. హైదరాబాద్ వేదికగా సాగుతున్న ఈ మ్యూల్ ఖాతాల నెట్‌వర్క్ ఎంత భయంకరంగా ఉందంటే, కేవలం ఒక్క బాధితుడినే కాదు, దేశవ్యాప్తంగా వందల మందిని ఈ ముఠా బురిడీ కొట్టిస్తోంది. స్టాక్ మార్కెట్, ఐపీఓ

2లో..



## ఐటీ కారిడార్‌లో భారీ భూకబ్జా భగ్నం

- రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా
- కబ్జాలపై ఉక్కుపాదం మోపిన హైడ్రా ఏజెన్సీ
- అక్రమ కట్టడాలు కూల్చివేసి ఫెన్సింగ్ ఏర్పాటు
- రెండేళ్లలో లక్ష కోట్లకు పైగా ఆస్తులను కాపాడిన హైడ్రా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ శివార్లలోని ఐటీ కారిడార్‌లో భారీ కబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) భగ్నం చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో దాదాపు రూ. 1,000 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. ఈ స్థలంలో నిర్మించిన తాత్కాలిక షెడ్లు, గదిని కూల్చివేసి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే దారిలో ఉన్న సర్వే నంబర్ 42లోని ఈ విలువైన భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. చుట్టూ రేకులతో ఫెన్సింగ్ వేస్తుండగా రెవెన్యూ శాఖ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, అక్రమ నిర్మాణాలను తొలగించి, ఇది ప్రభుత్వ భూమి అని సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేసింది.

2లో..

## 'రెడ్ బుక్' తన పని తాను చేస్తుంది

### - ఎవరికీ అనుమానాలు అవసరం లేదన్న లోకేశ్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** గొడ్డలి పార్టీ చేస్తున్న విష ప్రచారాన్ని, ఫేక్ వార్తలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని, అదే సమయంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి–సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విపక్షంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నామో, ఇప్పుడూ అదే స్ఫూర్తితో ఉండాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మోపిదేవిలో నిర్వహించిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక కొందరు కార్యకర్తలు రిలాక్స్ అవుతున్నారని, ఇది కోవిడ్ కన్నా ప్రమాదకరమైన జబ్బు అని లోకేశ్ హెచ్చరించారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడతాం, అధికారంలోకి రాగానే రిలాక్స్ అయిపోతాం. కష్టకాలాన్ని మర్చిపోకూడదు. చిన్న పొరపాటు జరిగినా అలిగి ఇంట్లో కూర్చోవడం వల్ల నష్టపోయేది టీడీపీ, ఆంధ్రప్రదేశ్ ప్రజలే" అని హితవు పలికారు. గొడ్డలి పార్టీ సృష్టించిన అడ్డంకులను అధిగమించి అధికారంలోకి వచ్చామని, ఈ స్ఫూర్తిని మరువొద్దని సూచించారు. గత ప్రభుత్వంలో బూతుల మంత్రులు కృష్ణా జిల్లా పరువు తీశారని, కార్యకర్తలను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. "మహనీయులు పుట్టిన ఈ జిల్లాలో ఒక బూతుల మంత్రి, ఇంకొకరు కార్యకర్తలను వేధించేవారు. భువనేశ్వరమ్మ గారిని కూడా అవమానించారు. వారి పేర్లను ఎర్రబుక్కులో రాస్తున్నానని ఆనాడే చెప్పాను. రెడ్ బుక్

2లో..

## గగనతలంలో కలకలం

- ఢిల్లీ నుంచి అమృత్‌సర్ బయలుదేరిన విమానం
- రాత్రి 10.30 గంటలకు ల్యాండింగ్ కావాల్సిన ఫ్లైట్
- పాక్ ఏటీసీ సిబ్బంది హెచ్చరికలతో పైలట్ అప్రమత్తం

2లో..



## సీఎం రేవంత్‌పై 5 కేసులు కొట్టివేత

- కేసుల కొట్టివేతతో రేవంత్‌కు ముగిసిన న్యాయపరమైన చిక్కులు

2లో..



# మారకపోతే మార్చేస్తాం

మేల్కొని కాంగ్రెస్ తరఫున క్షేత్రస్థాయిలో మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.ఎస్ఐఆర్ విషయంలో నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సమాజంలోని అత్యంత పేద ప్రజలకు కోలుకోలేని భారీ అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని పేద వర్గాల ఓట్లు గనుక ఓటర్ల జాబితా నుంచి తొలగించబడితే భవిష్యత్తులో వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు కూడా రద్దయ్యే ప్రమాదం ఉందన్నారు. ఓటు హక్కు కోల్పోవడం వల్ల పేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతారని, కాబట్టి ఎలాంటి పరిస్థితుల్లోనూ పేదలకు అన్యాయం జరగనివ్వవద్దని నేతలకు సూచించారు. గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ.. ప్రతి ఇంటా ఎస్ఐఆర్ పైన విస్తృత ప్రచారం కల్పించి, అర్హులైన వారందరి ఓట్లను భద్రపరచాలని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్ సవరణల విషయంలో నియోజకవర్గ ఇంఛార్జి మంత్రులు, ఎమ్మెల్యేలు మరింత బాధ్యతాయుతంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పార్టీ హైకమాండ్ తరఫున రేవంత్ రెడ్డి ఆదేశించారు. పార్టీ గైడ్‌లైన్స్‌ను ఎవరు కూడా ఉల్లంఘించడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. 'పనిచేయకుండా నిర్లక్ష్యంగా ఉంటూ, పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. అలాంటి వారిని అధిష్ఠానం అస్సలు క్షమించదు. నేతల పనితీరును పరిశీలించడానికి కేవలం 10 రోజుల సమయం మాత్రమే ఇస్తున్నాం. ఈ పది రోజుల్లోగా తమ శైలిని మార్చుకోని వారిని గుర్తించి, వారి స్థానంలో తక్షణమే మరొక సమర్థుడైన నాయకుడిని నియోజకవర్గ ఇంఛార్జ్‌గా నియమిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# రేవంత్ రెగ్యులర్ కాదు, రెన్యువల్

మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు.

# పవన్ కళ్యాణ్ మాస్టర్ ప్లాన్

సేకరణ కమిటీల నియామకాన్ని చేపట్టారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, దశాబ్ద కాలంగా జెండా మోస్తున్న సామాన్య జనసైనికుల నుంచే భవిష్యత్ రాజకీయ నాయకత్వాన్ని తీర్చిదిద్దే బృహత్తర వ్యూహంతో పవన్ కళ్యాణ్ స్వయంగా ఈ సరికొత్త ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.

ఈ సంస్థాగత మార్పుల్లో భాగంగా రాష్ట్రంలోని 25 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో అత్యంత పకడ్బందీగా ఈ సమాచార సేకరణ కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి 28 మంది సభ్యులతో కూడిన ఒక జంబో కమిటీ బాధ్యతలను చూస్తుంది. ఈ కమిటీల కూర్పులో ప్రతి పార్లమెంట్‌కు ఒక సీనియర్ పరిశీలకుడు, స్థానిక అంశాలపై పూర్తి అవగాహన ఉన్న ముగ్గురు సీనియర్ నాయకులు ఉంటారు. వీరితో పాటు ఏటా నిలకడగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న ముగ్గురు 'సాధక్స్'ను, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కనీసం ముగ్గురు సాధక్స్‌ను ఇందులో భాగస్వామ్యం చేశారు. వీరికి తగిన సాంకేతిక, పరిపాలనా సహకారం అందించేందుకు పార్టీ కేంద్ర కార్యాలయం తరఫున ఐదుగురు సహాయక సిబ్బందిని కూడా కేటాయించారు.ఈ కమిటీల ప్రధాన విధి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో పార్టీ కోసం అంకితభావంతో, నిస్వార్థంగా కష్టపడిన నాయకులు, సాధక్స్ , వీరమహిళల సమగ్ర సమాచారాన్ని సేకరించడం. ఇందుకోసం ప్రత్యేకంగా దరఖాస్తులను స్వీకరించి, క్షేత్రస్థాయిలో వారి పనితీరు, ప్రజాదరణ, అంకితభావం మరియు నాయకత్వ లక్షణాలపై ఈ కమిటీలు సమగ్రంగా అధ్యయనం చేసి నివేదికను రూపొందిస్తాయి. 2014లో పార్టీ స్థాపించిన నాటి నుండి ఎన్నో కష్టనష్టాల నెదుర్కొని జనసేన జెండాను భుజాన మోస్తున్న అసలైన జనసైనికులను గుర్తించి, వారిని చట్టసభలకు వెళ్లే నాయకులుగా తీర్చిదిద్దడమే ఈ భారీ రాజకీయ కసరత్తు ముఖ్య ఉద్దేశం.

పార్లమెంట్ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు, అలాగే పార్టీలోని వివిధ అనుబంధ విభాగాలలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారిని వారి నైపుణ్యాల ఆధారంగా గుర్తించనున్నారు. నాయకులు, కార్యకర్తల ఆసక్తి , క్షేత్రస్థాయి సామర్థ్యానికి తగిన విధంగానే భవిష్యత్తులో వారికి పార్టీ పదవులు మరియు ప్రభుత్వ అనుబంధ బాధ్యతలు కేటాయించబడతాయి. కమిటీలు క్షేత్రస్థాయి నుంచి సేకరించి అందించే పూర్తి సమాచారాన్ని, నివేదికలను కూలంకషంగా పరిశీలించిన అనంతరం మాత్రమే వివిధ బాధ్యతల కేటాయింపుపై తుది నిర్ణయం పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో తీసుకుంటారు.సార్వత్రిక ఎన్నికల తర్వాత కేవలం అధికారానికే పరిమితం కాకుండా పార్టీని వ్యవస్థాగతంగా బలోపేతం చేయాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఈ కమిటీల ద్వారా గ్రౌండ్ లెవల్‌లో కష్టపడిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు, తగిన ప్రాధాన్యత కల్పించేలా పారదర్శక విధానాన్ని అవలంబిస్తున్నారు. అర్హత, నిబద్ధత మాత్రమే ప్రామాణికంగా సాగుతున్న ఈ సంస్థాగత పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ ప్రస్తుతం జనసేన శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.

# ఐటీ కారిడార్‌లో భారీ భూకబ్జా భగ్నం

మరోవైపు, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మద్రిపల్లి గ్రామంలోని చెరువు కబ్జాను కూడా హైడ్రా అడ్డుకుంది. పట్టా భూమిలో ఆర్ఎంసీ యూనిట్ ఏర్పాటు చేసిన ఓ వ్యక్తి, వ్యర్థాలను చెరువులోకి డంప్ చేస్తూ సుమారు ఐదెకరాల చెరువు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు దర్యాప్తు చేసి, చెరువు శిఖం (ఎఫ్‌టీఎల్) పరిధిలో కార్మికుల కోసం నిర్మించిన షెడ్లను తొలగించారు. చెరువులోకి వేసిన మట్టిని వెంటనే తొలగించాలని కబ్జాదారుడిని హైడ్రా ఆదేశించింది. కాగా, గత రెండేళ్లలో హైడ్రా ఏజెన్సీ రూ.1.10 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ చెరువులు, నాలాలు, పార్కులు, భూములను కబ్జాల నుంచి కాపాడినట్లు ఈ నెల ప్రారంభంలో వెల్లడించింది. వచ్చే ఏడాది నాటికి రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తుల పరిరక్షణను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

# 'రెడ్ బుక్' తన పని తాను చేస్తుంది

తన పని తాను చేస్తుంది, దానిపై ఎవరికీ అనుమానాలు అవసరం లేదు" అని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందని లోకేశ్ వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4,000 పింఛను, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం కింద 3 సిలిండర్లు, తల్లికి వందనం రెండో విడత వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

మెగా డీఎస్సీ ద్వారా 16,000 టీచర్ పోస్టులు, జాబ్ క్యాలెండర్ ద్వారా 10,000 ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేదని, ఆ పనులకే రూ.2,000 కోట్లు ఖర్చయిందని విమర్శించారు. వైసీపీ అబద్ధాన్ని కూడా నిజమని నమ్మించే ఫేక్ పార్టీ అని, వారి తప్పుడు ప్రచారాన్ని గ్రామ, మండల స్థాయిలో ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు.

"ఎస్ఐఆర్" ప్రక్రియ కొనసాగుతున్నందున 'ఇంటింటికీ ప్రచారం' కార్యక్రమాన్ని జులై 10వ తేదీ నుంచి ప్రారంభిస్తామని లోకేశ్ ప్రకటించారు. బీజేపీ–జనసేన–టీడీపీ కూటమి బంధం దీర్ఘకాలం కొనసాగుతుందని, "నో మిస్ ఫైర్, నో క్రాస్ ఫైర్, నో విడాకులు" అన్నదే తమ విధానమని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, ఇతర నేతలు పాల్గొన్నారు.

# భీమ్ యాప్ సంచలనం

ఏడాదిలోనే 3 రెట్లు పెరిగిన లావాదేవీలు!దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల వినియోగం శరవేగంగా పెరుగుతోంది. ఎన్బీఎస్ఎల్ (ౙౡఒ) రూపొందించిన 'భీమ్ (ఃఉఒఏ) యాప్' గత 12 నెలల్లో (జూన్ 2025 – మే 2026) అద్భుతమైన వృద్ధిని సాధించింది. ఈ కాలంలో నెలవారీ లావాదేవీల సంఖ్య 7.964 కోట్ల నుండి ఏకంగా 24.4 కోట్లకు (3 రెట్లకు పైగా) చేరింది. ఒక్క మే 2026 నెలలోనే ఈ యాప్ ద్వారా రూ. 26,952 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి.

జాతీయ ధోరణికి అనుగుణంగా తెలంగాణలోనూ భీమ్ యాప్ వాడకం 3 రెట్లు పెరిగింది. రాష్ట్రంలో జరిగిన మర్చంట్ లావాదేవీలలో నిత్యావసరాలు (23.9%), ఫుడ్ అవుట్‌లెట్స్ (18.1%), క్విక్ కామర్స్ (11.6%) మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. కస్టమర్లకు మరింత సురక్షితమైన, నిరాటంకమైన సేవలు అందించడమే తమ లక్ష్యమని ఎన్బీఎస్ఎల్ ఎండీ ఎ సీఈఓ లలిత నటరాజ్ బంజారాహిల్స్ కాదు కృష్ణ హోటల్లో తెలిపారు. తెలుగుతో సహా 15 ప్రాంతీయ భాషల్లో లభిస్తున్న ఈ యాప్, తక్కువ ఇంటర్నెట్ సిగ్నల్ ఉన్న ప్రాంతాల్లోనూ సమర్థవంతంగా పనిచేస్తూ గ్రామీణ, పట్టణ ప్రజలకు మరింత చేరువైంది అని అన్నారు.

# ఏపీలో పండని పంటలు లేవు.. దొరకని ఖనిజాలు లేవు

అత్యాధునిక ప్రాసెసింగ్ ప్లాంట్లు సిద్ధమయ్యాయి. పసిడి వెలికితీతలో ఈ ప్లాంట్ సంచలనాలు సృష్టించబోతోంది. తొలి ఏడాది 400 కేజీల పసిడి ఉత్పత్తితో ప్రారంభమై.. వచ్చే ఏడాది నాటికి 900 కేజీలు, ఆ తర్వాతి దశలో ఏటా ఏకంగా 2 టన్నుల మేర బంగారాన్ని వెలికితీసేలా ఈ ప్లాంట్ సామర్థ్యాన్ని భారీగా విస్తరించనున్నారు. ఈ ప్లాంట్ నిర్వహణకు అవసరమైన నీటి కోసం హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా 18 కిలోమీటర్ల మేర ప్రత్యేక పైపులైన్ వేసి, 0.021 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నారు.

### ఖజానాకు కాసుల వర్షం.. రాయలసీమ యువతకు ఉపాధి!

జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు కేవలం బంగారం తీయడమే కాదు రాయలసీమ రూపురేఖలను మార్చేయబోతోంది. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ముఖ్యంగా, మైనింగ్ ప్రాంతంలో తిరిగే భారీ వాహనాలను నడిపేందుకు వీలుగా ఇక్కడి మహిళలకు, యువతకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'సిమ్యులేటర్ యంత్రాల శిక్షణా కేంద్రాన్ని' సీఎం చంద్రబాబు సందర్శించి అభినందించారు. అనంతరం ఆయన జెండా ఊపి ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ మైనింగ్ వాహనాలను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు వల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరనుంది. ఉత్పత్తి అయ్యే బంగారం విలువలో 4 శాతం రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి దక్కుతుంది. దీని ద్వారా మొదటి ఏడాది తీసే 400 కేజీలకు రూ.57 కోట్లు, ఆ తర్వాత 900 కేజీల ఉత్పత్తిపై రూ.144 కోట్ల చొప్పున ప్రభుత్వానికి రాయల్టీ ఆదాయం రానుంది.

### ముడి ఖనిజం నుంచి గోల్డ్ బిస్కెట్ దాకా.. స్వయంగా పరిశీలించిన సీఎం

ప్లాంట్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనింగ్ క్షేత్రంలో తవ్వకాలు జరిపి, ముడి ఖనిజం నుండి నిగనిగలాడే మేలిమి బంగారాన్ని ఉత్పత్తి చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ప్లాంట్‌లోని వేర్వేరు విభాగాలను విజిట్ చేసిన సీఎం.. తుది ఉత్పత్తిగా వచ్చిన 'బంగారు బిస్కెట్లు' సహా వివిధ రూపాల్లో ఉన్న పసిడిని ఆసక్తిగా చూశారు. గనిలో మైనింగ్ ప్రారంభమైనప్పటి నుంచి కరిగించి గోల్డ్ బిస్కెట్ తయారుచేసే వరకు జరిగే ప్రతి దశను జియో మైసూర్ సంస్థ చైర్మన్ ప్రభాకరన్, ఎండీ నవీన్ లాల్ చంద్ర ముఖ్యమంత్రికి వివరంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇకపై దేశంలో గోల్డ్ మైనింగ్ అనగానే 'జొన్నగిరి' పేరే బ్రాండ్ కాబోతోందని ఈ సందర్భంగా అధికారులు ధీమా వ్యక్తం చేశారు.

### నాటి సువర్ణగిరి, ఈనాటి జొన్నగిరి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం మొదలైందని ఆ సువర్ణ అధ్యాయానికి రతనాల సీమ రాయలసీమ కేంద్రమైందని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభించుకోవడం శుభపరిణామన్నారు. జొన్నగిరి ఘనత నేటిది కాదు. ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉంది. ఈ ప్రాంతాన్ని సువర్ణగిరి అని పిలిచేవారు అశోకుడి నాలుగు రాజధానుల్లో సువర్ణగిరి, ఈనాటి జొన్నగిరి. వందల సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. ఇక్కడకు దగ్గరలో లభించిన అశోకుడి ఎర్రగుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చెబుతున్నాయి. రాయలసీమ అంటేనే రతనాల సీమ. శ్రీకృష్ణదేవరాయుల కాలంలో సీమలో రత్నాలు రాసులుగా పోసి అమ్మేవారు. ప్రపంచానికి కోహినూర్ వజ్రాన్ని అందించిన ఘనత మన రాష్ట్రానిదే. కాలక్రమేనా రాయలసీమ ఎడారిగా మారే పరిస్థితులు తలెత్తాయి. ప్రాజెక్టులు పూర్తి చేసి, సాగునీరు ఇచ్చి సీమకు మళ్లీ జీవం పోశాం. గోల్డ్ మైనింగ్ తో సీమకు పూర్వ వైభవం వస్తుంది. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ ప్రాజెక్టుపై రూ.405 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టారు. జొన్నగిరి బదులు ఈ ప్రాంతానికి మళ్లీ స్వర్ణగిరి అని పేరు పెట్టుకుందాం. 2047కు దేశాన్ని వికసిత్ భారత్ గా తయారు చేయాలన్నది ప్రధాని మోదీ కల. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తయారు చేయాలన్నది నా ఆలోచన నిన్నటి వరకూ జొన్నగిరిగా ఉన్న ఈ ప్రాంతం పేరును ఇక నుంచి స్వర్ణగిరిగా మార్చుకుందాం. ఇక్కడ గోల్డ్ మైన్ వచ్చింది. ఇక్కడి ప్రజల జీవితాలు కూడా స్వర్ణమయం కావాలని ఆకాంక్షిస్తున్నాను, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని స్వర్ణగిరి మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తారు. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తామని చెప్పిన మాటను నెరవేర్చుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ అంటే రత్నగర్భ కూడా. మన రాష్ట్రంలో పండని పంటలు లేవు దొరకని ఖనిజాలు లేవని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# గగనతలంలో కలకలం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఢిల్లీ– అమృత్‌సర్ ఎయిరిండియా విమానం కొద్దిసేపు పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించడం కలకలం రేగుతోంది. సోమవారం ఢిల్లీ నుంచి బయలుదేరి పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చేరుకున్న విమానం విమానాశ్రయంలో గో–అరౌండ్ విన్యాసం నిర్వహిస్తున్నప్పుడు కొద్దిసేపు పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించిందని ఎయిరిండియా సంస్థ తెలిపింది. ఈ ఘటనను రెగ్యులేటరీ అథారిటీకి నివేదించామని, దీనిపై దర్యాప్తు జరుగుతోందని ఎయిర్‌లైన్ తెలిపింది."జూన్ 22న ఢిల్లీ నుంచి అమృత్‌సర్‌కు వెళ్తున్న ఏఐ 479 విమాన సిబ్బంది, అమృత్‌సర్ విమానాశ్రయంలో గో–అరౌండ్ విన్యాసం చేస్తుండగా స్వల్పంగా పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించారు.

ఈ ఘటనను నియంత్రణ సంస్థలకు నివేదించాం.. అంతర్గతంగా దర్యాప్తు చేస్తున్నాం" అని ఎయిరిండియా ఒక ప్రకటనలో తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యత అని నొక్కి చెప్పింది. దర్యాప్తు నివేదిక ఆధారంగా ఏం జరిగింది? అనేది నిర్ధారణకు రానున్నారు. ఉద్దేశపూర్వకంగా ఇలా జరిగింది? లేక పొరపాటున ప్రవేశించారా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.అధికార వర్గాల సమాచారం ప్రకారం ఎయిర్ ఇండియాకు చెందిన ఎయిర్‌బస్ విమానం ఏఐ–321 సోమవారం రాత్రి సుమారు 9:18 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరింది. ఈ విమానం రాత్రి సుమారు 10:30 గంటలకు అమృత్‌సర్‌లోని శ్రీ గురు రామ్‌దాస్ జీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, ప్రయాణ సమయంలో ఆ విమానం తన నిర్దేశిత మార్గం నుంచి పక్కకు మళ్లి, కొద్దిసేపు పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించినట్లు సమాచారం.పాకిస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ అథారిటీ నుంచి విమానానికి హెచ్చరికలు రావడం ప్రారంభమైన తర్వాతే పైలట్‌కు ఈ విషయం తెలిసిందని వర్గాలు తెలిపాయి. విమానం తన నిర్దేశిత మార్గం నుంచి పక్కకు మళ్లిందని ఆ హెచ్చరికలు సిబ్బందిని అప్రమత్తం చేశాయి. గతేడాది పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్థాన్‌ల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న ఈ సున్నిత సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పొరుగు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో భారతీయ ప్రయాణికుల విమానం కొద్దిసేపు పాకిస్థాన్ గగనతలంలోకి ప్రవేశించడం విమానయాన అధికారులలో ఆందోళనలను రేకెత్తించింది.అమృత్‌సర్ విమానాశ్రయాన్ని నిర్వహించే ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, ప్రయాణ సమయంలో విమానంలో సాంకేతిక సమస్య కూడా తలెత్తిందని తెలిపారు. ఈ పరిస్థితి కారణంగా, స్థానిక విమానాశ్రయ కంట్రోల్ రూమ్, అమృత్‌సర్‌కు ప్రయాణాన్ని కొనసాగించకుండా ఢిల్లీకి తిరిగి రావాలని విమానానికి సూచించింది. విమానం ఢిల్లీలో సురక్షితంగా తిరిగి ల్యాండ్ అయింది. అవసరమైన తనిఖీలు, అనుమతులు పొందిన తర్వాత, దాదాపు రెండు గంటల తర్వాత విమానం మళ్లీ అమృత్‌సర్‌కు బయలుదేరింది. అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు 2:20 గంటలకు విమానం చివరకు అమృత్‌సర్‌లో ల్యాండ్ అయింది.

# హైదరాబాద్‌లో మ్యూల్ ఖాతాల గుట్టు రట్టు!

పెట్టుబడుల పేరుతో అమాయకుల ఆశలను పెట్టుబడిగా మార్చుకొని కోట్లు కొల్లగొడతున్న ఈ అంతర్రాష్ట్ర ముఠాను పోలీసులు పట్టుకున్నారు.

### మ్యూల్ ఖాతాల మాయాజాలం

సైబర్ నేరగాళ్లు ఇప్పుడు రూట్ మార్చారు. డైరెక్ట్‌గా లింకులు పంపడం పాత పద్ధతి. ఇప్పుడు వాట్సాప్ ట్రేడింగ్ గ్రూప్స్ ద్వారా నమ్మకాన్ని పెంచుకుంటున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఒక బాధితుడికి ముందుగా ఒక నకిలీ వాట్సాప్ గ్రూప్‌లో చేర్చి, అందులో భారీ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. స్టాక్ మార్కెట్ నిపుణులమంటూ కలరింగ్ ఇస్తూ, ఐపీవోలలో ఇన్వెస్ట్ చేస్తే ఊహించని రిటర్న్స్ వస్తాయని మాయ మాటలు చెప్పారు. నిందితులు సూచించిన ఒక ఫేక్ ట్రేడింగ్ వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకున్న బాధితుడు, అంచలంచెలుగా ఏకంగా 1.22 కోట్లు పెట్టుబడిగా పెట్టాడు.ఈ స్కామ్‌లో అసలైన ట్విస్ట్ ఇక్కడే ఉంది. బాధితుడు తను పెట్టిన పెట్టుబడి పోయిందని అనుమానించకుండా ఉండేందుకు నిందితులు హై టెక్ ట్రిక్స్ వాడారు. నిందితులు సృష్టించిన వెబ్‌సైట్ డ్యాష్‌బోర్డులో బాధితుడికి ఏకంగా 15.69 కోట్ల లాభం వచ్చినట్టు ఫేక్ డేటాను ప్రదర్శించారు. ది చూసి మురిసిపోయిన బాధితుడు ఆ డబ్బును విత్‌డ్రా చేసుకోవాలని ప్రయత్నించగా, కేటుగాళ్లు మరో కొత్త డ్రామా మొదలు పెట్టారు. ఒక ప్రముఖ కంపెనీ ఐపీవో వస్తుందని, దానికి సబ్‌స్క్రైబ్ చేయాలంటే మరో 65 లక్షలు కట్టాలని డిమాండ్ చేశారు. అప్పుడు కానీ బాధితుడికి తను నిండా మునిగిపోయాయనని అర్థం కాలేదు.

### దేశవ్యాప్త నెట్‌వర్క్ 44 కేసులతో లింకులు

హైదరాబాద్ సైబర్ క్రైమ్ టీమ్ రంగంలోకి దిగిన టెక్నిక్ ఆధారాలను విశ్లేషించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అరెస్టు అయిన ఇద్దరు నిందితులు కేవలం ఒక వ్యక్తిని మాత్రమే మోసం చేయలేదు. వీరు వాడుతున్న బ్యాంక్ ఖాతాలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో నమోదైన 44 సైబర్ కేసులతో సంబంధాలు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. సైబర్ నేరాల ద్వారా వచ్చే నల్లధనాన్ని వైట్‌గా మార్చేందుకు లేదా దారి మళ్లించేందుకు ఈ మ్యూల్ ఖాతాల భారీ నెట్‌వర్క్‌ను వీరు నిర్వహిస్తున్నారు.

### పోలీసుల హెచ్చరిక

పెట్టుబడులు పేరుతో వచ్చే తెలియని వాట్సాప్ గ్రూప్ ఇన్విటేషన్లను అసలు నమ్మొద్దని హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా సెబీ అనుమతి లేని యాప్స్ లేదా వెబ్‌సైట్స్‌లో డబ్బులు డిపాజిట్ చేయడం అంటే ఆత్మహత్యతో సమానమని హెచ్చరిస్తున్నారు.

# అనాధగా మారిన గజ్వేల్

- సీపీఐ నేత బట్టు దయానంద రెడ్డి విమర్శలు
- అవినీతి ఆరోపణలపై అన్ని పార్టీల నాయకత్వాలు స్పందించాలి
- ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలమయ్యారని ఆగ్రహం



**గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ )** గజ్వేల్ ప్రాంతంలో అధికార పార్టీల నాయకత్వం ప్రజా సమస్యలను విస్మరించి, అవినీతిని అరికట్టడంలో విఫలమైందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి బట్టు దయానంద రెడ్డి విమర్శించారు.ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గజ్వేల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్, రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలకు ఆశించిన స్థాయిలో పాలన అందడం లేదన్నారు. అధికారంలో ఉన్నవారు పరస్పరం విమర్శించకుండా అవినీతికి పాల్పడుతున్నారనే భావన ప్రజల్లో పెరుగుతోందని పేర్కొన్నారు.ఇటీవల కొన్ని పత్రికల్లో గజ్వేల్‌లో జరుగుతున్న అవినీతిపై కథనాలు వచ్చినప్పటికీ, ఏ రాజకీయ పార్టీ నాయకత్వం వాటిని ఖండించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంటున్న పరిణామాలపై బాధ్యతాయుతమైన నాయకత్వం స్పందించాలని కోరారు.ఆర్ అండ్ ఆర్ కాలనీ, పల్లెపహాడ్ గ్రామంలో మాజీ జెడ్పీటీసీ రాములు ఇంటి కూల్చివేత అంశంపై కూడా ఆయన స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన ఆరోపణలు, ప్రత్యారోపణలపై పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.అలాగే గజ్వేల్ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, రోడ్లు, వక్ఫ్ భూములు, ఇతర ప్రభుత్వ స్థలాల కబ్జాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు.యువత, మహిళలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అవినీతిని అరికట్టి పారదర్శక పాలన అందించాల్సిన అవసరం ఉందని బట్టు దయానంద రెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ప్రాంత ప్రజలు ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ అక్రమాలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఇళ్ల స్థలాలకు దారి నిరోధం..

- న్యాయం చేయాలంటున్న బాధితులు



**గజ్వేల్( ప్రశ్న న్యూస్ )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాతూరు గ్రామంలో ఇంటి స్థలాలకు వెళ్లే దారిని నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ సుమారు 15 మంది బాధిత కుటుంబాలు అధికారులను ఆశ్రయించాయి. ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించాల్సిన సమయంలో ఈ సమస్య తలెత్తడంతో బాధితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బాధితుల కథనం ప్రకారం, పాతూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సర్వే నంబర్ 228లోని తన భూమిని ప్లాట్లుగా విభజించి గ్రామంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు విక్రయించాడు. ప్లాట్ల విక్రయ సమయంలో ప్రతి స్థలానికి వెళ్లే రహదారిని చూపిస్తూ లేఅవుట్ రూపొందించి విక్రయించడంతో పాటు, రిజిస్ట్రేషన్ పత్రాల్లో కూడా దారి వివరాలు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ నమ్మకంతోనే తాము జీవితకాల పొదుపులను వెచ్చించి స్థలాలను కొనుగోలు చేశామని పేర్కొన్నారు.ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్లను మంజూరు చేయడంతో బాధితులు తమ స్థలాల్లో నిర్మాణ పనులు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. స్థలాలను చదును చేసే పనులు ప్రారంభించిన సమయంలోనే ప్లాట్లను విక్రయించిన వ్యక్తి దారిని మూసివేస్తూ, యంత్రాలతో పనులు చేయకుండా అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. దీంతో నిర్మాణ పనులు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.తాము ప్లాట్లు కొనుగోలు చేసిన సమయంలో చూపించిన దారే ప్రస్తుతం వివాదానికి కారణమైందని, దారి లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టడం అసాధ్యమని బాధితులు తెలిపారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, లేఅవుట్ మ్యాపులు తమ వద్ద ఉన్నప్పటికీ విక్రేత సహకరించకపోవడంతో న్యాయం కోసం అధికారుల గడప తట్టాల్సి వచ్చిందన్నారు.ఈ విషయమై తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు వెల్లడించారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇళ్లు మంజూరు చేస్తుంటే, దారి సమస్య కారణంగా నిర్మాణాలు నిలిచిపోవడం బాధాకరమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి సమస్యను త్వరితగతిన పరిష్కరించి, బాధిత కుటుంబాలకు వారి స్థలాలకు చట్టబద్ధమైన దారిని కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# సీఎం రేవంత్‌పై 5 కేసులు కొట్టివేత

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఉన్నత న్యాయస్థానంలో బిగ్ రిలీఫ్ వచ్చింది. గతంలో ఆయనపై నమోదైన కేసుల విషయంలో తెలంగాణ హైకోర్టు బుధవారం రోజున కీలక తీర్పును వెలువరించింది. ఎన్నికల ప్రచార సమయంలో నమోదైన ఏకంగా 5 కేసులను సుదీర్ఘ విచారణ తర్వాత వాటన్నింటినీ కొట్టివేస్తూ హైకోర్టు తీర్పును ఇచ్చింది. హైకోర్టు తాజా తీర్పుతో సీఎం రేవంత్ రెడ్డికి చట్టపరంగా ఎదురవుతున్న చిక్కులు తొలిగినట్లు అయింది. 2019లో హుజూరాబాద్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తరఫున పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ క్రమంలోనే హుజూరాబాద్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి నిబంధనలను అతిక్రమించారంటూ రాజకీయ ప్రత్యర్థులు, ప్రభుత్వ అధికారులు ఆయనపై అప్పట్లో పలు ఫిర్యాదులు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అనుమతులు లేని చోట సభలను నిర్వహించడం, రోడ్‌షోలు ఏర్పాటు చేయడం వంటి కారణాలతో రేవంత్ రెడ్డిపై పోలీసులు 5 వేర్వేరు కేసులు నమోదు చేశారు.ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినందుకు మొత్తంగా రేవంత్ రెడ్డిపై 5 కేసులు నమోదు అయ్యాయి. ఈ 5 కేసులు చాలా కాలంగా పెండింగ్‌లోనే ఉండగా సుదీర్ఘంగా విచారణ కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే రాజకీయ కక్షతోనే ఈ కేసులను తనపై పెట్టారని వాదిస్తూ వస్తున్న రేవంత్ రెడ్డి.. ఆ కేసుల నుంచి తనకు రిలీఫ్ ఇవ్వాలంటూ కొన్ని రోజుల క్రితం ఆయన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఆ 5 కేసులను పూర్తిగా కొట్టివేయాలంటూ రేవంత్ రెడ్డి తరఫున లాయర్లు 5 వేర్వేరు క్వాష్ పిటిషన్లు దాఖలు చేయగా భారీ ఊరట లభించింది.ఈ క్వాష్ పిటిషన్లపై బుధవారం హైకోర్టులో తుది విచారణ జరిగింది. రేవంత్ రెడ్డి తరఫు లాయర్లు బలంగా వాదనలు వినిపించగా సాధారణంగా రాజకీయ ప్రచారాల్లో జరిగిన సంఘటనలపై కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు వివరించారు. రెండు వైపులా వాదనలు విన్న కోర్టు సీఎం రేవంత్ రెడ్డిపై నమోదైన ఆ 5 కేసులను పూర్తిగా కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం 2019 లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ నుంచి ఎంపీగా గెలుపొందడంతో ఎమ్మెల్యే పదవికి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజీనామా చేశారు. దీంతో ఎమ్మెల్యే పదవికి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజీనామా చేయడంతో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## ఉద్యోగుల పట్ల సీఎం చంద్రబాబు
# నాయుడు మానవతా దృక్పథం

- మెమో-57 చారిత్రాత్మక నిర్ణయం.. - హర్షం వ్యక్తం చేసిన చీర్ల కిరణ్
- అర్హులైన టీటీడీ ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ అమలు చేయాలి..

**తిరుపతి** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెం.57 ద్వారా అర్హులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఒపీఎస్ ) వర్తింపజేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపుతున్న మానవతా దృక్పథానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ అమలుకు ముందు నియామక ప్రక్రియ పూర్తయి, పరిపాలనా కారణాల వల్ల ఆలస్యంగా విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ)లో కూడా మేనేజ్‌మెంట్ పరమైన ఆలస్యాల కారణంగా 2004లో ఉద్యోగాలు పొందాల్సిన అనేక మంది అభ్యర్థులకు 2005లో నియామకాలు లభించాయని, దీంతో వారు పాత పెన్షన్ విధానానికి అర్హులైనా కొత్త పెన్షన్ విధానం (సిపిఎస్ ) పరిధిలోకి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. మెమో–57 స్ఫూర్తిని కొనసాగిస్తూ, టీటీడీలో మేనేజ్‌మెంట్ ఆలస్యం వల్ల అన్యాయానికి గురైన అర్హులైన ఉద్యోగుల పరిస్థితిని కూడా ప్రభుత్వం మరియు టీటీడీ సానుకూలంగా పరిశీలించి, వారికి సైతం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని చీర్ల కిరణ్ కోరారు. రాష్ట్రంలో ఇంకా సిపిఎస్ పరిధిలో ఉన్న ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరించి, ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు మరిన్ని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మంగళంలో మహిళలకు
# ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభం

- చేతివృత్తులతోనే ఆర్థికాభివృద్ధి...- మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ‘
- రాస్’ డైరెక్టర్ వి. నాగరాజు..




**రేణిగుంట** రాస్ జన శిక్షణ సంస్థాన్,తిరుపతి వారి ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం మంగళం నందు మహిళలకు మగ్గం వర్క్ (ఆర్య వర్క్) పై మూడు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాస్ డైరెక్టర్ వి.నాగరాజు మరియు జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ బి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వి.నాగరాజు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతివృత్తులు నేర్చుకుని అభివృద్ధి చెందాలని తెలియజేశారు. నేటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కుటుంబంలో ప్రతి ఒక్కరూ పనిచేస్తూ ముందుకు సాగాలని తెలిపారు. అంతే కాకుండా జన శిక్షణ సంస్థాన్ నిర్వహించే వివిధ రకాల చేతి వృత్తుల పై శిక్షణ తీసుకోవాలని కోరారు. తరువాత బి . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చేతివృత్తులతోపాటు ప్రతి మహిళ పొదుపు సంఘాల్లో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని. అలాగే రాస్ నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వర్క్ నేర్చుకోవడానికి వచ్చినటువంటి మహిళలందరికీ ఉచితంగా ముడి సరుకుని అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ ఫీల్డ్ ఆఫీసర్ డి . నాగరాజు ,శ్రీదేవి ,క్లస్టర్ లీడర్లు వెంకటలక్ష్మి, నేర్పించే టీచర్ పి.లావణ్య మరియు 40 మంది మహిళలు పాల్గొన్నారు.

# హిజ్రాల వేధింపులు అరికట్టండి

- ఐకాసా నాయకులు




**ఆళ్లగడ్డ** ఆళ్లగడ్డ పట్టణంలో వ్యాపారులు హిజ్రాల ఆగడాలతో అల్లాడిపో తున్నారు.. ఆళ్లగడ్డ పట్టణంలోని టీబీ రోడ్డులోని ప్రధాన రహదారిలో ఉన్న దుకాణదారుల వద్ద సోమవారం నుండి గురువారం వరకు ప్రతిరోజు ఎవరో ఒకరు హిజ్రాలు రావడం డబ్బులు అడగడం ఇవ్వని వారిపై అసభ్య పదజాలంతో దూషించి వారికి అంగాంగ ప్రదర్శనలు చేయించడం లాంటివి చేస్తూ ఉండటంతో దుకాణదారులు బెంబేలెత్తిపోతున్నారు. అంతేకాక ద్విచక్ర వాహనదారులు ఆటోల వద్ద పట్టణ శివారులలోని మలుపుల వద్ద మాటు వేసి వాహనాలను ఆపి వారి వద్ద నుంచి కూడా దౌర్జన్యంగా డబ్బులను డిమాండ్ చేస్తున్నారని ఐకాసా నాయకులు పెన్నెం సుధాకర్, బీరువాళ్ళ భాషాలు తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలో వ్యాపారాలు చేసుకోవాలంటే వీళ్లకు నజరాణాలు ఇవ్వవలసి వస్తుందని అన్నారు. రౌడీలు, గుండాలను మించి హిజ్రాలు డబ్బులు వసూలు చేస్తున్నారని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మాలల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెన్నెం సుధాకర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆళ్లగడ్డ పట్టణంలోని పోలీసు వారు హిజ్రాలపై కఠిన చర్యలు తీసు కోవాలని వారిని ఆళ్లగడ్డ పట్టణంలోనికి ప్రవేశించ కుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, సభ్యుడు హుస్సేన్ భాష, వలి భాష, రాష్ట్ర మాలల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి యూనివర్సిటీలో 3వ కాన్వొకేషన్ డే (గ్రాడ్యుయేషన్ డే) వేడుకలు

మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో బుధవారం 3వ కాన్వొకేషన్ డే (గ్రాడ్యుయేషన్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. విశిష్ట ప్రతిభ కనబరిచిన టాపర్లకు గోల్డ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు ప్రదానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన మల్లారెడ్డి, లక్ష్యాలను ముద్దాడుతూ భవిష్యత్తును జయించాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నేటి పోటీ ప్రపంచంలో నిరంతరం నేర్చుకునే తత్వం, పట్టుదల ఉన్నవారికే విజయం దక్కుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థుల ఆనందోత్సాహాలతో యూనివర్సిటీ క్యాంపస్ పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# పోగొట్టుకున్న 10 ఫోన్లను బాధితులకు అందజేత

- పిడుగురాళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకట్రావు



**పిడుగురాళ్ల** పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2024 ఒ 2025, 2026 సంవత్సరంలో పోగొట్టుకున్న 10 సెల్ ఫోన్ లను బాధితులకు అందజేయడం జరిగింది అని పిడుగురాళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ( సైబర్ సెల్/ సెంట్రల్ ఎక్విప్మెంట్, ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ) ఉపయోగించి పిడుగురాళ్ల పోలీసులు ఎప్పటికప్పుడు రికవరీ చేసి బాధితులకు 10 సెల్ ఫోన్ లను అందజేసామన్నారు. ఫోన్ పోయిన బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ లో ఐఎంఈఐ (తిఓఇతి) నంబర్, కొనుగోలు రసీదులతో సహా స్థానిక పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ తో జతచేసి అందజేయాలని సీఐ వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ బాధితులు పల్నాడు జిల్లా ఎస్పీ కి, పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు కు కృతజ్ఞతలు తెలియపరిచీ ఆనందం వ్యక్తం చేశారు.

## అడవిలో గుర్తుతెలియని వృద్ధురాలి
# మృతదేహం లభ్యం

- బద్వేల్ రూరల్ పోలీసుల విచారణ



**బద్వేలు** బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్. రామాపురము అటవీ ప్రాంతంలో సుమారు 60 సంవత్సరాల వయస్సు పైబడిన ఒక గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైనట్లు బద్వేల్ రూరల్ పోలీసులు తెలిపారు. రాచాయపేట మరియు ఎస్ రామాపురము ఇంచార్జ్ గ్రామ రెవిన్యూ అధికారి గూడూరు గురప్ప తెలిపిన వివరాల ప్రకారం రామాపురము ఎస్సీ కాలనీకి చెందిన నాగదాసరి కిట్టయ్య, చౌడూరు వెంకటేశు, పసుపులేటి సంతోష్ అనే వ్యక్తులు టి సంద్రపల్లి పల్లికి పడమర దిక్కున ఉన్న అడవిలో మేకలు మేపుకోవడానికి వెళ్లారు. అక్కడ ‘చక్కని కోన – పంగాల శెల’ వద్ద ఒక మహిళా శవము కుళ్లిపోయి, దుర్వాసన వస్తూ ఉండటాన్ని గమనించి వారు గ్రామస్తులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని గ్రామ రెవిన్యూ సహాయకుడు ఆర్లగడ్డ నరసింహ రాజు ద్వారా తెలుసుకున్న విఆర్ఓ గురప్ప, బుధవారం ఉదయం గ్రామస్తులతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతురాలి వివరాలు ఒ ఆనవాళ్లు:వయస్సు: సుమారు 60 సంవత్సరాల పైబడి ఉంటుంది. ధరించిన దుస్తులు: ఆరెంజ్ కలర్ చీర, బులుగు (బ్లూ) రంగు రవిక (దానిపై తెలుపు గుర్తులు ఉన్న డిజైన్) ఉన్నాయి. మరణానికి గల కారణాలు (ప్రాథమిక అంచనా): సదరు మహిళ మతిస్థిమితం లేని వ్యక్తిగా భావిస్తున్నారు. గతంలో (ఈనెల 4వ తేదీన) ఆమె రామాపురము గ్రామంలో సంచరిస్తూ, గ్రామస్తులు పెట్టిన ఆహారాన్ని కూడా సరిగా తినకుండా తిరిగేదని స్థానికులు గుర్తుపట్టారు. మతిస్థిమితం లేకపోవడం వల్ల ఆమె అటవీ ప్రాంతంలోకి వెళ్లి ఉండవచ్చని, ఎండ తీవ్రతకు తోడు నీరు, ఆహారం లభించక నీరసించి చనిపోయి ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై గ్రామ రెవిన్యూ అధికారి గూడూరు గురప్ప వీఆర్ఏ లు ఆర్లగడ్డ నరసింహ రాజు, నాగదాసరి రాజశేఖర్ బాబులతో కలిసి బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతురాలి వివరాల కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈమెకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా బద్వేల్ రూరల్ పోలీసులను సంప్రదించాల్సిందిగా కోరారు

# ఈనెల 28 పల్స్ పోలియో కార్యక్రమం

- రాష్ట్రవ్యాప్తంగా 49.20 లక్షల మంది చిన్నారులే లక్ష్యం



**పిడుగురాళ్ల** ఈనెల 28న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్ల లోపు 49.20 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయించటమే లక్ష్యంగా యంత్రాంగం సిద్ధమైంది. దేశాన్ని పోలియో రహితంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఏటా నిర్వహించే ఈ కార్యక్రమంలో, గతంలో పోలియో చుక్కలు వేయించుకున్నప్పటికీ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా మరోసారి వ్యాక్సిన్ వేయాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు. పిడుగురాళ్ల పట్టణం, రూరల్ మొత్తం కలిపి సుమారుగా 12,615 మంది చిన్నారులు ఉన్నట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. పిడుగురాళ్ల పిహెచ్ సి పరిధిలో 3,247, ఎల్ఐసి బజార్, అన్నా క్యాంటీన్ దగ్గర ఉన్న పీహెచ్సీ నందు 2,608, కరాలపాడు పిహెచ్ సి పరిధిలో 3,301, జానపాడు రోడ్డు పి హెచ్ సి పరిధిలో 1,933, ప్రజాశక్తి నగర్ పిహెచ్ సి లో 1,526 మంది చిన్నారులు ఉన్నారు. మండలం మొత్తం 12,615 మంది చిన్నారులు పోలియో చుక్కలు వేయించుకునే టందుకు సిద్ధంగా ఉన్నారు. తొలి రోజు పోలియో కేంద్రాల్లో చుక్కలు వేయించుకోలేని వారికోసం ఆ తరువాత రెండు రోజులు ఇంటింటి సర్వే ద్వారా వ్యాక్సిన్ వేస్తారని డాక్టర్లు తెలిపారు.

# భూమయ్యగారిపల్లెలో గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న వైయస్ జగన్



**బద్వేలు** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ బుధవారం పులివెందుల పర్యటనలో భాగంగా వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలయానికి చేరుకున్న వైయస్ జగన్‌కు అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలశ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ జగన్, స్వామివారికి నిర్వహిస్తున్న సుదర్శన హోమంలోనూ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దీవెనలు రాష్ట్ర ప్రజలందరికీ, భక్తులందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న భక్తులను, గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు.

### ఓబుళరెడ్డి శ్రీరామిరెడ్డి కుటుంబానికి పరామర్శ

ఆలయ కార్యక్రమం అనంతరం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఓబుళరెడ్డి శ్రీరామిరెడ్డి నివాసానికి వెళ్లిన వైయస్ జగన్, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో శ్రీరామిరెడ్డి మృతి చెందిన నేపథ్యంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీరామిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన వైయస్ జగన్, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శ్రీరామిరెడ్డి పార్టీ కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన మరణం వైఎస్సార్‌సీపీకి తీరని లోటని పేర్కొన్నారు.పర్యటన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వైయస్ జగన్‌కు ఘన స్వాగతం పలికారు.

## యువత మాదకద్రవ్యాలకు
# దూరంగా ఉండాలి

- పోలీస్ కమిషనరేట్ అవగాహన సదస్సు




**కరీంనగర్** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ‘యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్’ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మూడవ రోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుర్షెడ్ జిల్లా పరిషద్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగంకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు.?ముఖ్యమైన అంశాలు:?అన్ని ప్రాంతాల్లో అవగాహన..కరీంనగర్ లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోనూ ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు సీపీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.?యువతపై ప్రత్యేక దృష్టి: భవిష్యత్తు తరాలైన యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు పోలీసు శాఖ నిరంతరం అవసరమైన చర్యలు చేపడుతుందని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ స్థానిక కార్పొరేటర్ రవీందర్, ఎస్సై లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి లో అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు

**సిద్దిపేట** కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. ఫిర్యాదారుడు సార్ల సురేష్ తన ఇంట్లో ఎవరు లేనప్పుడు, ఇంట్లో ఉన్నటువంటి బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 30-05-2026 రోజున కొమురెల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ క్రమంలో మంగళవారం 23-06-2026 న కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేచరేణి గ్రామ శివారులో గల గుర్జకుంట కమాన్ వద్ద ఎస్ఐ. టి. మహేష్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు.విచారణలో నిందితులు ఏ-1. దొంగరి రాజు ఏ-2: పొట్ట ప్రవీణ్ ఏ-3: బొద్దుల శ్రీనాథ్ మెదక్ జిల్లా కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో చేపల దుకాణంలో మహిళ మెడలో నుండి బంగారు పుస్తెల తాడు మరియు ఒక మొబైల్ ఫోన్‌ను అపహరించినట్లు, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొబైల్ షాపులో నుండి హెచ్‌పీ ల్యాప్‌టాప్ మరియు సీసీ కెమెరా మానిటర్‌ను దొంగిలించినట్లు, అలాగే కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ చేసి బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు మరియు నగదును అపహరించినట్లు అంగీకరించారు.దొంగిలించిన బంగారు ఆభరణాలలో కొంత భాగాన్ని హైదరాబాద్‌లో విక్రయించగా, కుల్చారం కేసుకు సంబంధించిన బంగారు పుస్తెల తాడును నిజామాబాద్‌లోని0 ఎఫ్ ఈ డి బ్యాంకులో కుదువ పెట్టినట్లు విచారణలో వెల్లడైంది.స్వాధీనం చేసిన వస్తువులు:హెచ్ పి ఒక నిమిషం కంపెనీ ల్యాప్‌టాప్.సీసీ టీవీ మానిటర్‌నేరాలకు ఉపయోగించిన, పల్సర్ ఎన్ఎస్ 200 మోటార్ సైకిల్ నెం.టూ16ఇచి5296, యాక్టివా స్కూటీ నెం. ౧ఉ08ఉ86373 తులాల బంగారు గొలుసు.7 గ్రాముల బంగారు ఆభరణాలు8 తులాల వెండి పట్టగొలుసులు1 తులం వెండి కుంకుమ్ భరణ,తులం వెండి ఉగ్గు గిన్నె3 మొబైల్ ఫోన్లుమొత్తం 7 లక్షల



విలువగల సొత్తు స్వాధీనం ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన బి. రమేష్, సిఐ. చెరియాల, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ. టి. మహేష్ తో పాటు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్,ఎస్ఐ తిరుపతి రెడ్డి మరియు సిబ్బందినీ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.

## ప్రతి మహిళలకు ఇందిరమ్మ చీరలు
### కాంగ్రెస్ సీనియర్ నేత సాయిపేట శ్రీనివాస్



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామని గుండ్ల పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి, మాజీ కౌన్సిలర్ సాయి పేట శ్రీనివాస్ తెలిపారు.గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో ని ద్వాక్రా భవన్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగ అందిస్తున్న ఇందిరమ్మ కనుక చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిపేట శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని , మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలను అందజేస్తామని పేర్కొన్నారు. మహిళలు లేనిదే కాంగ్రెస్ ప్రభుత్వం లేదని. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాట్లు మహిళల పాత్ర ఎంతో ఉందని, వారి సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోగుండ్లపోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో చీరలను మహిళలకు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో డివిజన్ ఎస్సి సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, భాస్కర్, ఉదయ్ గౌడ్, సంపత్ గౌడ్, సాయిపేట మల్లేష్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడవెల్లి కేంద్రంగా మున్సిపల్ డివిజన్ ఏర్పాటు చేయాలి

- మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ రెడ్డి డిమాండ్
- గుండ్లపోచంపల్లిలో విలీనం చేస్తే చారిత్రక గ్రామానికి అన్యాయం
- వార్డుల పునర్విభజనపై మాజీ ప్రజాప్రతినిధుల ఆవేదన
- ఆరు గ్రామాలను కలిపి ఒకే డివిజన్‌గా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- పరిపాలనా సౌలభ్యం కోసం పాత పంచాయతీ పరిధినే ప్రామాణికంగా తీసుకోవాలి

మహానేతలను అందించిన రాజకీయ గడ్డకు పునర్ వైభవం తీసుకురావాలి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్న వార్డుల పునర్విభజనలో భాగంగా, మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గౌడవెల్లి కేంద్రంగా నూతన డివిజన్‌ను ఏర్పాటు చేయాలని గౌడవెల్లి మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మ రెడ్డి దంపతులు డిమాండ్ చేశారు. బుధవారం గౌడవెల్లిలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంతో రాజకీయ, సామాజిక చరిత్ర కలిగిన గౌడవెల్లి గ్రామాన్ని గుండ్లపోచంపల్లి డివిజన్లో విలీనం చేయడం వల్ల గ్రామ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పునర్విభజన ప్రక్రియలో గౌడవెల్లిని ప్రత్యేక డివిజన్ కేంద్రంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గౌడవెల్లి, సుతారిగూడ, కండ్లకోయ, జ్ఞానాపూర్, బాసిరేగడి, రాయిలాపూర్ గ్రామాలను కలిపి ఒకే డివిజన్‌గా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇలా చేయడం వల్ల పాత గౌడవెల్లి పంచాయతీ పరిధిలోని ప్రజలందరికీ పరిపాలనా పరంగా ఎంతో అణువుగా ఉంటుందని సూచించారు.

**చారిత్రక, రాజకీయ వైభవానికి ప్రతీక :**

దివంగత ఎమ్మెల్యే వెంకట్ రామ్ రెడ్డి, మాజీ మంత్రి ఉమాదేవి వంటి ఎంతో మంది మహానేతలను అందించిన ఘనత గౌడవెల్లి గ్రామానికి ఉందని వారు గుర్తుచేశారు. ఎంతో మంది రాజకీయ పార్టీల అధ్యక్షులు, సహకార సంఘాల చైర్మన్లు, ఎంపీపీలు, ఎమ్మెల్యే అభ్యర్థులను అందించి రాజకీయంగా అగ్రస్థానంలో నిలిచిన గౌడవెల్లి చరిత్ర కనుమరుగు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గౌడవెల్లి చారిత్రక వైభవానికి పునర్ వైభవం తీసుకురావాలంటే, దాని పేరుతోనే మున్సిపల్ డివిజన్ ఏర్పాటు చేయాలని వారు అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పంటే ప్రాణంగా భావించిన రైతురాలికి పంట నష్టం
### మండలం నుంచి జిల్లా వరకు హాట్ టాపిక్‌గా మారిన వ్యవహారం



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) రైతు బాధ రైతుకే తెలుసు. వాన, ఎండ, చలిని లెక్కచేయకుండా ఆరుగాలం శ్రమించి పంట పండించే రైతుకు పంటే ప్రాణం, భూమే ఆధారం. అలాంటి రైతురాలి పంటలకు నష్టం జరిగిందనే ఆరోపణలు ప్రస్తుతం జగదేవపూర్ మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. సిద్దిపేట జిల్లాజగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన రైతురాలు బోల్లు యాదవ్వ తన భూమిలో సాగు చేసిన పత్తి, కంది పంటలను ధ్వంసం చేశారంటూ డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ కుడిక్యాల నాగభూషణం, బీజేపీ జిల్లా నాయకుడు కుడిక్యాల రాములుపై ఆరోపణలు చేస్తున్నారు. సుమారు ఐదు రోజుల క్రితం తన భూమిలోకి ప్రవేశించి ట్రాక్టర్‌తో భూమిని దున్నించారని ఆమె ఆరోపించారు.ఈ ఘటనపై రైతురాలు కన్నీటి పర్యంతమవుతూ మాట్లాడుతూ, “ఈ భూమిని 40 సంవత్సరాల క్రితం కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేశాను. ఉపాధి కోసం పట్నానికి వలస వెళ్లి ఎన్నో కష్టాలు పడి సంపాదించిన సొమ్ముతో ఈ భూమిని తీసుకున్నాను. భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న నాకు ఈ పరిస్థితి రావడం చాలా బాధాకరం” అని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను అర్థం చేసుకుని వారికి అండగా నిలవాల్సిన బాధ్యతాయుత హోదాల్లో ఉన్న వ్యక్తుల పేర్లు ఇలాంటి వివాదాల్లో వినిపించడం పట్ల స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతురాలు శ్రమించి పండించిన పంటలకు నష్టం జరిగిందనే ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఆమెకు న్యాయం చేయాలని కోరుతున్నారు.ఈ వ్యవహారానికి సంబంధించి కేసు నమోదైనట్లు సమాచారం. అయితే కేసు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్నందున ఆరోపణలపై తుది వాస్తవాలు విచారణ అనంతరం తేలనున్నాయి. ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, వాస్తవాలు వెలికితీసి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానిక రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# పచ్చని పొలాల్లో కాలుష్య రక్కసి

- క్రషర్ ఏర్పాటుపై రావల్‌కోల్‌లో ఎగిసిన నిరసన జ్వాలలు
- అధికారుల ఏకపక్ష నిర్ణయాలపై రైతుల ఆగ్రహం
- సర్వే నంబర్ 111 వద్ద రిలే నిరాహార దీక్షలు
- కార్పొరేట్ శక్తుల లాభాల కోసం పచ్చని పొలాలను బలిపెడతారా
- పంటలపై పడనున్న దుమ్ము రక్కసి, కుప్పకూలనున్న దిగుబడులు
- సూక్ష్మ ధూళి కణాలతో ఊపిరితిత్తుల వ్యాధులు.. ఫణంగా మారుతున్న ప్రజారోగ్యం
- భారీ మిషన్ల శబ్దాలతో కరువవుతున్న పల్లె ప్రశాంతత.. చిన్నారులు, వృద్ధుల విలవిల
- న్యాయం జరగకపోతే 'ఆమరణ దీక్ష'కు సై అని హెచ్చరిక



మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) పచ్చని పంట పొలాల్లో పారిశ్రామిక కాలుష్యం చిచ్చు రేపుతోంది. తమ జీవనాధారమైన వ్యవసాయ భూములను, రాబోయే తరాల భవిష్యత్తును కాపాడుకునేందుకు అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని రావల్‌కోల్ గ్రామంలో క్రషర్ మిషన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానిక రైతులు ఏకతాటిపైకి వచ్చి నిరసన దీక్షలు చేపట్టారు. గ్రామంలోని సర్వే నెంబర్ 111లో ఈ క్రషర్ మిషన్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతుండటంతో, స్థానికులు సదరు స్థలంలో టెంటు వేసుకుని రిలే నిరాహార దీక్షలకు దిగారు. ఈ సందర్భంగా మహిళా రైతు రేణుక మాట్లాడుతూ నా భర్త లేకపోవడంతో నా ఇద్దరు పిల్లలను పోషించడానికి, వారి భవిష్యత్తు కోసం నాకున్న నాలుగు ఎకరాల సాగుభూమిలోనే వ్యవసాయం చేసుకుంటున్నాను. కానీ నా అనుమతి లేకుండా నా భూమిని క్రషర్ ప్రాజెక్టుకు అనుసంధానం చేశారు. నా పిల్లలకు అన్నం పెట్టేది ఈ భూమే. ఇప్పుడు ఆ భూమిని కూడా లాగేసుకుంటే మేము ఎక్కడికి వెళ్లాలని ఆమె కన్నీరు పెట్టుకున్నారు.

**పంటలపై దుమ్ము రక్కసి.. ప్రజారోగ్యం ఫణంగా :**

గ్రామానికి అత్యంత సమీపంలో క్రషర్ మిషన్ ఏర్పాటు చేయడం వల్ల నిరంతరం వెలువడే దుమ్ము, ధూళి చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములపై పేరుకుపోతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దుమ్ము వల్ల పంటల ఉత్పాదకత దారుణంగా పడిపోయి, రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయే ప్రమాదం ఉందని క్రషర్ నుంచి వచ్చే సూక్ష్మ ధూళి కణాలు ఊపిరితిత్తుల వ్యాధులకు దారితీస్తాయని, ముఖ్యంగా గ్రామంలోని చిన్నారులు, వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురవుతారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కారు :**

గతంలో అధికారులు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో రావల్‌కోల్ గ్రామస్తులు ఎవరూ కూడా ఈ క్రషర్ మిషన్‌కు అనుకూలంగా సంతకాలు చేయలేదని రైతులు స్పష్టం చేస్తున్నారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ, కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తులు తెరవెనుక చక్రం తిప్పి, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు సాధించారని వారు ఆరోపిస్తున్నారు.
గ్రామ ప్రజల జీవనోపాధి కంటే వ్యాపార ప్రయోజనాలకే అధికారులు, పాలకులు ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రులు, స్థానిక ఎంపీ ఈటెల రాజేందర్‌కు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, క్షేత్రస్థాయిలో క్రషర్ మిషన్ పనులు మాత్రం శరవేగంగా కొనసాగుతుండటంపై రైతాంగం మండిపడుతోంది.

**స్పందించకపోతే 'ఆమరణ దీక్షే' శరణ్యం :**

తమ అభ్యంతరాలను, విజ్ఞప్తులను బేఖాతరు చేస్తూ క్రషర్ మిషన్ పనులను ముందుకు తీసుకువెళ్లడంపై రావల్‌కోల్ రైతులు హెచ్చరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి క్రషర్ మిషన్ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఈ వ్యవహారంలో త్వరగా స్పందించి తమకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో తమ భూముల రక్షణ కోసం ఆమరణ నిరాహార దీక్షకు దిగడానికైనా వెనకాడేది లేదని రైతులు తెలిపారు.

# వీఏ-ఎక్మో తో ఆ ఇంటి దీపం నిలబడింది:వైద్యులు

## - అత్యాధునిక వీఏ-ఎక్మో సాంకేతికతతో 45 ఏళ్ల వ్యక్తికి ప్రాణం

పోసిన సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్‌కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) జంటనగరాల్లో ప్రజలు తస్మాత్ జాగ్రత్త.ప్రస్తుతం భాగ్యనగరంలో పబ్లిక్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురికావడం సర్వసాధారణంగా మారింది.దీని ఫలితంగా వివిధ రకాల రుగ్మతలతో బాధపడుతున్న నెటిజన్లు.కొందరైతే బిపి షుగర్ లెవెల్స్ ఊహించని స్థాయిలో పడిపోతున్నాయి.ఈ కారణంగా గుండె పోటు కి దారి తీస్తుంది.ఈ నేపథ్యంలో తీవ్రమైన గుండెపోటుతో పాటు గుండె పనితీరు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఉమ్మడి నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతానికి చెందిన 45 ఏళ్ల రమావత్ రమేష్ గుండె నొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.కుటుంబ సభ్యులు యుద్ధప్రాతిపదికన సికింద్రాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ కి తీసుకువెళ్లండంతో వైద్యులు అత్యాధునిక వీఏ-ఎక్మో ద్వారా (వీనో-ఆర్టీరియల్ ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజినేషన్) సాంకేతికతను విజయవంతంగా వినియోగించి రమావత్ రమేష్ ప్రాణాలు కాపాడారు.పేషెంట్ ను అత్యంత విషమ పరిస్థితిలో ఆసుపత్రి అత్యవసర విభాగానికి తరలించారు.గుండె శరీరంలోని కీలక అవయవాలకు అవసరమైన రక్తాన్ని పంపించలేకపోవడంతో ఆయన పరిస్థితి క్షణ క్షణం విషమించింది. అత్యవసర చికిత్సలు, పునరుజ్జీవన చర్యలు చేపట్టినప్పటికీ ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడంతో వైద్యులు అత్యాధునిక చికిత్సను అందించాలని నిర్ణయించారు.ఈ నేపథ్యంలో కార్డియాలజీ, క్రిటికల్ కేర్ విభాగాల నిపుణుల బృందాలు కలిసి వీఏ-ఎక్మో ద్వారా చికిత్సను ప్రారంభించాయి.ఈ సాంకేతికత తాత్కాలికంగా గుండె,ఊపిరితిత్తుల పనితీరును భర్తీ చేస్తూ శరీరానికి అవసరమైన రక్తప్రసరణ,ఆక్సిజన్ సరఫరాను కొనసాగించింది. దీంతో గుండె కోలుకునేందుకు అవసరమైన నిర్ణీత సమయం లభించింది.రమేష్ ఐదు రోజుల పాటు వీఏ-ఎక్మో మద్దతుతో వైద్యుల నిరంతర పర్యవేక్షణలో ఉన్నారు.అలాగే అనంతరం గుండె పనితీరు క్రమంగా మెరుగుపడటంతో ఎక్మో సహాయాన్నీ తొలగించి, వెంటిలేటర్ నుంచి బయటకు తీసుకొచ్చారు.14 రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఆయనను పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేశారు.ఈ సందర్భంగా డా.శివ ప్రసాద్ నాయుడు,సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, మెడికవర్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ కు చెందిన వైద్యులు మాట్లాడుతూ అసలు ఆస్పత్రికి పేషెంట్ వచ్చినప్పుడు:”రమేష్ ఆసుపత్రికి చేరుకునే సమయానికి తీవ్రమైన కార్డియోజెనిక్ షాక్‌తో పాటు గుండె ఆగిపోయే ప్రమాదకర స్థితిలో ఉన్నారు. అధునాతన మెకానికల్ సర్క్యులేటరీ సపోర్ట్ అందుబాటులో లేకపోతే ఆయన ప్రాణాలను కాపాడటం చాలా కష్టమయ్యేది.సరైన సమయంలో వీఏ-ఎక్మో చికిత్స ప్రారంభించడం వల్ల శరీరంలోని కీలక అవయవాలకు రక్తప్రసరణ కొనసాగి,గుండె కోలుకునే అవకాశం లభించింది. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య నిర్ణయాలు,అత్యాధునిక సాంకేతికత,సమన్వయంతో పనిచేసే వైద్య బృందం ప్రాణాలను ఎలా కాపాడగలదో ఈ కేసు నిరూపించింది”అని తెలిపారు.

**డా. బాలసుబ్రహ్మణ్యం, హెచ్‌వోడీ ఈడ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ:**




ఇలాంటి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగుల చికిత్సకు 24 గంటలపాటు నిపుణుల సమన్వయంతో కూడిన సేవలు అవసరం.ఈ రోగి విజయవంతంగా కోలుకోవడం తీవ్రమైన గుండె సంబంధిత అత్యవసర పరిస్థితుల చికిత్సలో ఎక్మో పాత్ర ఎంత కీలకమో చాటి చెబుతోంది.అధునాతన క్రిటికల్ కేర్ సేవలు అందుబాటులో ఉండటం ఎంత అవసరమో ఈ విజయం మరోసారి నిరూపించింది” అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా.ప్రమోద్ కుమార్ కుచలకంటి-చీఫ్ ఆఫ్ కార్డియాలజీ,డైరెక్టర్ -- స్ట్రక్చరల్ హార్ట్,అడ్వాన్స్‌డ్ కొరోనరీ ఇంటర్వెన్షన్స్,డా. అమరేంద్ర సింగ్- కార్డియోథొరాసిక్ అండ్ వాస్క్యులర్ సర్జన్,డా. సంతోష్ కుమార్-సీనియర్ కన్సల్టెంట్ క్రిటికల్ కేర్ మెడిసిన్,డా.చైతన్య కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్,డా.కృష్ణవేణి- సెంటర్ హెడ్ డా.ప్రశాంత్-మెడికల్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

# కస్టోడియల్ టార్చర్‌తో సాయికృష్ణ మృతి

- -విజయవాడ సాయికృష్ణ కేసులో రిమాండ్ రిపోర్ట్
- -కస్టోడియల్ డెత్.. మృతదేహం మాయం చేశారు
- -సీఐ నాగరాజు ఆధారాలను ధ్వంసం చేశారు
- -రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు

అమరావతి (ప్రశ్న న్యూస్) విజయవాడకు చెందిన గాదె సాయికృష్ణ కేసు మరో మలుపు తిరిగింది. ఈ కేసులో అరెస్టైన కృష్ణలంక సీఐ నాగరాజు రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ సంచలన విషయాలను పేర్కొంది. సాయికృష్ణ మరణించారని గుర్తించామని అతడిది కస్టోడియల్ డెత్‌గా తేలిందని మృతదేహాన్ని మాయం చేసినట్లు రిపోర్టులో పేర్కొన్నారు. మే 5 నుంచి జూన్ 19 మధ్య కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగిందని సాయికృష్ణపై నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నా కోర్టులో హాజరుపరచలేదన్నారు. సాయికృష్ణ తల్లి హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారని ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టామని సిట్ రిపోర్టులో ప్రస్తావించింది. ఈ కేసులో 17 మంది సాక్షులను ప్రశ్నించామని సాయికృష్ణ మృతదేహాన్ని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో చూసినట్లు ఎస్సై కూడా వాంగ్మూలం ఇచ్చారని సిట్ తెలిపింది. సాయికృష్ణ మరణించాడని తెలిసినా కృష్ణలంక పోలీస్ సిబ్బంది ఆ సమాచారాన్ని మెజిస్ట్రేట్‌కు చేరవేయలేదని సిట్ పేర్కొంది. సాయికృష్ణ తల్లి పోలీస్ స్టేషన్‌కు వెళితే సీఐ నాగరాజు దూషించారని సాక్ష్యాలు నాశనం కావడానికి ఆయన కారణమన్నారు. హైకోర్టు ముందు నిజాలు దాచారని కోర్టును తప్పుదోవ పట్టించారని సిట్ తెలిపింది. సైంటిఫిక్ ఎవిడెన్స్ చెరిపేయడం ద్వారా సాయికృష్ణ మరణించినట్లు గుర్తించామన్నారు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను పూర్తిగా ధ్వంసం చేశారని ఈ కేసులో నిందితుడిగా ఉన్న సీఐ నాగరాజును ప్రశ్నించాల్సి ఉందన్నారు. సాయికృష్ణ ఘటన తర్వాత కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సీసీ ఫుటేజ్ డేటా డీవీఆర్‌లో లేకుండా చేశారని రిమాండ్ రిపోర్టులో సిట్ ప్రస్తావించింది. ఈ కేసుకు సంబంధించి కీలకంగా మారిన డీవీఆర్‌లను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని సిట్ తెలిపింది. ఇది సాధారణ మిస్సింగ్ కేసు కాదని ఈ కేసులో తీవ్రమైన అంశాలున్నాయని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే





గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో అరెస్టైన సీఐ నాగరాజుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విజయవాడలోని 2వ ఏజేఎస్ కోర్టులో సిట్ హాజరుపరిచి రిమాండ్ రిపోర్టును సమర్పించింది. సీఐ నాగరాజుకు కోర్టు 14 రోజులు రిమాండ్ విధించగా సీఐని నెల్లూరు జైలుకు సిట్ తరలించింది. సిట్ నాగరాజును ప్రశ్నించేందుకు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. మరోవైపు సాయికృష్ణ మిస్సింగ్ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలంటూ ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును దర్యాప్తు చేయడానికి పోలీస్ ఉన్నతాధికారులతో సిట్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఏజీ కోర్టుకు తెలిపారు. ఈ కేసు దర్యాప్తు సక్రమంగా సాగేలా చర్యలు తీసుకున్నామని.. ఈ కేసులో సీఐ నాగరాజును అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు. ఏజీ వాదనల్ని విన్న కోర్టు ఏం చేస్తారో వేచి చూద్దామంటూ ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను జులై 6కు వాయిదా వేసింది.

## విలాసాగర్‌లో పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి శ్రీకారం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి నూతన గడప ప్రారంభోత్సవం, నూతన విగ్రహ ప్రతిష్ఠాపన ఏర్పాట్లను పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామాభివృద్ధి, ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం విజయవంతం చేసేందుకు విరాళాల సేకరణను ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులు వేగంగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ : గరిమ అగ్రవాల్**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు, తహసీల్దార్లతో కలిసి దరఖాస్తుల పురోగతిని పరిశీలించారు. భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అలాగే సాదా బైనామా దరఖాస్తులను సంబంధిత పత్రాలు, రెవెన్యూ రికార్డుల ఆధారంగా పరిశీలించి జాప్యం లేకుండా పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కె.ఎస్.బి. కుమారి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## వ్యాపార నష్టాలతో మనస్తాపం.. యువకుడు ఆత్మహత్య

**- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : ఎన్. రమాకాంత్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని కొదురుపాక గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాకం నరేష్ (32) అనే వ్యక్తి బుధవారం తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని బోయినిపల్లి ఎస్సై రమాకాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, నరేష్ లారీ వ్యాపారం నిర్వహిస్తూ ఇటీవల వ్యాపార నష్టాల కారణంగా అప్పుల పాలయ్యాడు. అప్పుల భారాన్ని తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన తన ఇంటి బెడ్‌రూమ్‌లో ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తండ్రి రాకం రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బోయినిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. రమాకాంత్ తెలిపారు.

## ములుగులో ఉత్సాహంగా ఒలింపిక్ డే రన్-2026

**మంత్రి సీతక్క, కలెక్టర్, ఎస్పీల సమక్షంలో క్రీడా సంబురం**

**ఆరోగ్యకర జీవనానికి నాంది: ములుగు వేదికగా క్రీడాస్ఫూర్తి**

**ములుగులో ఒలింపిక్ డే రన్-2026 విజయవంతం**



ములుగు (ప్రశ్న న్యూస్) అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్. తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఒలింపిక్ డే రన్-2026 కార్యక్రమాన్ని మంగళవారం ములుగు జిల్లా ఒలింపిక్ కమిటీ ఘనంగా నిర్వహించింది. ములుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ. రూరల్ వాటర్ సప్లై మంత్రి ధనసరి అనసూయ. సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్. విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా ఒలింపిక్ డే రన్ కమిటీ కన్వీనర్‌గా పగడాల వెంకటేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. క్రీడాస్ఫూర్తిని, ఆరోగ్యకర జీవన విధానాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించిన ఈ రన్‌లో క్రీడాకారులు, విద్యార్థులు, యువతతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## మేడ్చల్‌లో ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ 15వ వార్షికోత్సవం

**ఇందిరానగర్ కాలనీలో మిన్నంటిన ఆధ్యాత్మిక శోభ**

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు**

**భారీగా తరలివచ్చిన భక్తులు.. ఆకట్టుకున్న అన్నదాన కార్యక్రమం**





మేడ్చల్( ప్రశ్న న్యూస్ ) మేడ్చల్ పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కాలనీలో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ 15వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, కాలనీ ప్రజలు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా నిర్వహించారు. 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో నల్ల పోచమ్మ తల్లికి తెల్లవారుజాము నుంచే ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాలనీ అంతా భక్తుల రాకతో, ఆధ్యాత్మిక కోలాహలంతో మిన్నంటింది. భక్తులు లైన్లలో నిలబడి అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా రామన్న గారి సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. రామన్న గారి సంతోష్ గౌడ్ ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, భక్తుల సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ 15వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ముందుండి నడిపించి విజయవంతం చేశారు. ఈ కార్యాలయంలో మేడ్చల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పానుగంటి లచ్చయ్య, పానుగంటి మల్లేష్, డబిల్‌పూర్ రాములు, ఉషాంగారం స్వామి, ఉస్మానియా యాదగిరి, రావల్‌కోల్ యాదగిరి, పానుగంటి రవి, పానుగంటి మహేష్ కుమార్, కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు పూర్తి సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను ఘనంగా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# కాసా గ్రాండ్ పై కేసు నమోదు

**- దుండిగల్ ఎమ్మార్వో వి.రెడ్డి**






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతున్న నేపథ్యంలో జరుగుతున్న పరిణామాలు తీవ్రంగా ఉన్నాయి,అవి ప్రభుత్వ స్థలాలకు రెక్కలు వస్తున్నాయి. అవసరమైతే అడ్డుగా ఉన్న వారిని సైతం ఖతం చేస్తున్నారు "భూ బకాసురులు". దీనికి తోడు రెవిన్యూ యంత్రాంగం కూడా తోడవడంతో మరింతగా రెచ్చిపోతున్నారు ల్యాండ్ మాఫియా డాన్ లు. ఈ నేపథ్యంలో దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న సంఘటన వివరాలు:చెరువు కట్టను చేర బట్టి భారీ ఫ్లెక్సీ లు ఏర్పాటు,దానికి అప్రోచ్ రోడ్డు నిర్మాణం. చెరువు కట్టను రెండు చోట్ల ధ్వంసం చేసి నాలులైన్ల రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన భూ బకాసురులు. బడా బిల్డర్ బరితెగింపు పై స్థానికుల ఫిర్యాదు పలు పత్రికల్లో ప్రత్యేక కథనాలు రావడంతో స్పందించిన రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు. జూన్ 1న రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే లో అక్రమ నిర్మాణమని తేలడంతో నిర్మాణదారులపై తహసీల్దార్ దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రెవిన్యూ అధికారులు కంప్లైట్ ఆధారంగా "కాసా గ్రాండ్ సియేరా"సంస్థపై పోలీసులు కేసు నమోదు చేశారు. దుండిగల్01లో జాయింట్ సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు. అక్రమాలకు అలవాటు పడితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది,అనుమతులు లేని కట్టడాలు ఎప్పటికైనా కూలిపోవచ్చు అని దుండిగల్-గండిమైసమ్మ మండల రెవెన్యూ అధికారులు నిరూపించారు, మండల పరిధిలోని గాగిల్లపూర్ కోతినార్ చెరువును చేరబట్టిన కేటుగాళ్ళు కాసా గ్రాండ్ సీఎర్రా పేరుతో కోతినార్ చెరువు కట్టను ధ్వంసం చేసి తన ప్రైవేట్ వెంచర్ కోసం అప్రోచ్ రోడ్డు నిర్మాణంతోపాటు,నాలుగు లైన రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు,స్థానికుల ఫిర్యాదులుచేయడంతోపాటు మే నెల 19న పలు దిన పత్రికల్లో వార్తా కథనాలు వెలువడంతో స్పందించిన రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు జూన్ 1న జాయింట్ సర్వే నిర్వహించారు,అక్రమ నిర్మాణం అని తేలడంతో సదరు నిర్మాణ సంస్థకు రెవెన్యూ అధికారులు నోటీస్ లు జారీ చేశారు, చేరువుకట్టను ధ్వంసం చేసిన ప్రాంతాన్ని జూన్ 2న జేసిబితో అధికారులు పూర్తిగా లెవల్ చేశారు.

**ప్రమాదకర స్థితికి చెరువు కట్ట:**

చెరువు కట్ట కింద నిర్మాణాలు చేపట్టాలంటే చెరువు కట్ట నుండి 9 మీటర్ల వరకు(ఎఫ్ టిఎల్,అలాగే బఫర్ జోన్) ఎటువంటి నిర్మాణాలు చేపట్టారాదు,కాసా గ్రాండా నిర్మాణ సంస్థ కాసా గ్రాండ్ సీఎర్రా పెరుతూ కోతినార్ చేరు కట్టను ఏకంగా సగం కట్టను ధ్వంసం చేసి నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి తెరలేపడంతోపాటు కట్ట నుండి అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపట్టింది సుమారు 45 ఏకరాలలో విస్తరించిన కోతినార్ చెరువు గాగిల్లపూర్ గ్రామానికి ప్రధాన జలాసాయంతోపాటు,కట్ట కింద యాభై ఏళ్లుగా వరి సాగు చెస్తున్న రైతులు. చెరువును చేరబట్టిన కేటుగాళ్ళు కట్టను ధ్వంసం చేసి రోడ్డు నిర్మాణం చేపడుతుండడంతో కట్ట ప్రమాద కర స్థాయికి చేరుకుంది. గ్రేట్ హైదరాబాదు పరిధిలోని ప్రధాన జలాశయాలు కబ్జాకు గురికాకుండా హైడ్రా అధికారులు నిఘా నియంత్రణలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నా బరితెగిస్తున్న బడా నిర్మాణ సంస్థలు చెరువు కట్టను ధ్వంసం చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతుండడం పలు అనుమానాలకు తావిస్తుంది,అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ కింది స్థాయి ఇరిగేషన్,
రెవెన్యూ అధికారుల కను సన్నల్లోనే సదరు సంస్థలు రెచ్చిపోతున్నట్లు స్థానిక ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**జాయింట్ సర్వే రిపోర్ట్ ఆలస్యంగా పంపడం దేనికి సంకేతం:**

ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే రిపోర్ట్ ఆలస్యంగా పంపడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోతినార్ చెరువు కట్టను చేరబట్టిన కాసా గ్రాండ్ నిర్మాణ సంస్థ కట్ట మీద ఫ్లెక్సీల ఏర్పాటు,కట్ట మీది నుండి అప్రోచ్ రోడ్డు నిర్మాణం,చెరువు కట్టను ధ్వంసం చేసి వెంచర్ కోసం నాలుగు లైన్ల రోడ్డుకు తెరలేపడంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు,స్పందించిన రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు జూన్ 1న జాయింట్ సర్వే నిర్వహించారు,జాయింట్ సర్వే రిపోర్ట్ ను ఇరిగేషన్ అధికారులు వారం రోజుల్లో రెవెన్యూ అధికారులకు పంపాల్సి ఉంటుంది జాయింట్ సర్వే రిపోర్ట్ ఆధారంగా రెవెన్యూ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపడతారు,జాయింట్ సర్వే నిర్వహించిన 22 రోజులకు ఇరిగేషన్ అధికారులు సర్వే రిపోర్ట్ ను పంపడం పలు అనుమానాలకు తావిస్తోంది, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ ఇరిగేషన్ అధికారులు సర్వే రిపోర్ట్ పంపడలో ఆలస్యం చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**కాసా గ్రాండ్ పై క్రిమినల్ కేసున మోదు:**

కాసా గ్రాండ్ నిర్మాణ సంస్థ కట్టను ధ్వంసం చేసి నిర్మాణాలు చేపట్టడంతో జాయింట్ సర్వే నిర్వహించామని తహసీల్దార్ వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. క్రిమినల్ కేసుల తోపాటు చెరువు కట్ట ధ్వంసాన్ని అంచనావేసి పునరుద్ధరణపై చర్యలు చేపడుతామన్నారు దుండిగల్ ఎమ్మార్వో రెడ్డి.

# భూనిర్వాసితులను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం బాధాకరం

**- కౌన్సిలర్ రమేష్ నాయక్**



గజ్వేల్ ( ప్రశ్న న్యూస్ ) మెరుగైన ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చి గ్రామాలను ఖాళీ చేయించి, అధికారంలో ఉన్న సమయంలో భూనిర్వాసితుల సమస్యలను పట్టించుకోకుండా వారికి రావాల్సిన నష్టపరిహారం అందించడంలో విఫలమైన గత ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటని గజ్వేల్ మున్సిపల్ కౌన్సిలర్ రమేష్ నాయక్ విమర్శించారు.
గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మల్లన్నసాగర్ నిర్మాణ సమయంలో పల్లెపహాడ్ గ్రామస్తులకు మెరుగైన ప్యాకేజీలు, పునరావాస సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చి గ్రామాన్ని ఖాళీ చేయించారని తెలిపారు. పట్టణ శివారులో తాత్కాలిక గృహాలు కల్పించినప్పటికీ, సంవత్సరాలు గడిచినా భూనిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందించలేదని ఆరోపించారు. ఆ సమయంలో అధికారుల చుట్టూ తిరిగినా తమ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, బీఆర్ఎస్‌పై నమ్మకం కోల్పోయిన ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపించారని పేర్కొన్నారు. తమ ఓటమిని జీర్ణించుకోలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తాను డబ్బులు డిమాండ్ చేసినట్లు నిరూపిస్తే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని, లేకపోతే తనపై ఆరోపణలు చేసిన వారు అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. ఆర్ అండ్ ఆర్ కాలనీని ప్రభుత్వం మున్సిపాలిటీలో విలీనం చేసిన విషయాన్ని తెలియకుండానే కొందరు నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ శాఖ నిబంధనల ప్రకారం అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే అధికారులు అడ్డుకోవడం సహజమని, దానిని ప్రజాప్రతినిధులపై మోపడం తగదన్నారు. స్థానిక బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు మల్లన్నసాగర్ భూనిర్వాసితులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మల్లన్నసాగర్ నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీలను ప్రజలు మరచిపోలేదని పేర్కొన్నారు. తనపై చేసిన ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని, లేకపోతే ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని కౌన్సిలర్ రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, కౌన్సిలర్లు నరసింహారెడ్డి, ఉపేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, డాక్టర్ వహీద్ ఖాన్, గుంటుకు శ్రీనివాస్, అజ్గర్, సమీర్, షకీల్ పాషా, అజీమ్, చిట్యాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఒక
## యూట్యూబర్ తీసిన సినిమాకు
# భారత్‌లో వసూళ్ల వర్షం!

హాలీవుడ్‌లో ఓ చిన్న హారర్ సినిమా బాక్సాఫీస్ వద్ద పెను సంచలనం సృష్టిస్తోంది. 26 ఏళ్ల కర్రీ బార్కర్ దర్శకత్వం వహించిన 'అబ్సెషన్' చిత్రం భారత్‌లో ఊహించని విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ఇప్పటివరకు మన దేశంలో రూ.79 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, 2026లో అతిపెద్ద హాలీవుడ్ హిట్‌గా నిలిచింది. కేవలం రూ.7.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, భారీ అంచనాలతో విడుదలైన 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ' (రూ.75 కోట్లు) వసూళ్లను అధిగమించడం విశేషం. భారత్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన హాలీవుడ్ చిత్రాల జాబితాలో 'అబ్సెషన్' ప్రస్తుతం 28వ స్థానంలో ఉంది. మరో కోటి రూపాయలు వసూలు చేస్తే 'అవెంజర్స్: ఏజ్ ఆఫ్ అల్ట్రాన్' (రూ.80 కోట్లు) రికార్డును కూడా దాటేస్తుంది. ఒకప్పుడు యూట్యూబర్‌గా ఉండి, దర్శకుడిగా మారిన 26 ఏళ్ల కర్రీ బార్కర్ ఈ విజయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారత్‌లో తన సినిమాకు ఈ స్థాయిలో ఆదరణ లభిస్తుందని తాను ఊహించలేదని అన్నారు. ప్రేక్షకులు సినిమాలోని సన్నివేశాలను రీక్రియేట్ చేస్తూ కామెడీ వీడియోలు చేయడం, ఫ్యాన్ ఆర్ట్ గీయడం వంటివి చూసి షాక్‌కు గురయ్యానని తెలిపారు. ఈ విజయం అల్గారిథమ్‌ల కంటే ఫిలిం మేకర్స్‌పై నమ్మకం పెంచడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు బార్కర్ పేర్కొన్నారు. యువ దర్శకులు మంచి కాంట్రాక్టులు, క్రియేటివ్ కంట్రోల్ సాధించుకోవాలని సూచించారు. కాగా, ఈ

# రజనీకాంత్ కొత్త చిత్రం 'ధర్మన్'.. టైటిల్ ప్రకటించిన కమల్ హాసన్

సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్ కలయికలో వస్తున్న సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటివరకు 'తలైవా 173'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రానికి 'ధర్మన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కమల్ హాసన్‌కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఆపరేషన్ థియేటర్‌లో రజనీకాంత్, చేతిలో సర్జికల్ బ్లేడ్‌తో నిల్చొని ఉండగా... ఆయన కాలు కింద ఒక రౌడీ పడి ఉన్నట్టుగా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. దీంతో ఈ సినిమాలో రజనీ డాక్టర్‌గా కనిపించబోతున్నారనే ప్రచారానికి బలం చేకూరింది. టైటిల్ పోస్టర్‌ను షేర్ చేస్తూ కమల్ హాసన్ 'ధర్మమే వెల్లుమ్!' (ధర్మమే గెలుస్తుంది) అని ట్వీట్ చేశారు. వాస్తవానికి ఈ ప్రాజెక్ట్‌కు మొదట దర్శకుడిగా సుందర్ సిని ప్రకటించారు. కానీ, ఆయన తప్పుకోవడంతో ఆ తర్వాత సిబి చక్రవర్తి పేరు తెరపైకి వచ్చింది. అయితే, అనూహ్యంగా ఆయన కూడా ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. ఈ క్రమంలో 'డ్రాగన్' ఫేమ్ అశ్వత్ మరిముత్తు దర్శకత్వం వహిస్తారని ప్రచారం జరిగింది. తాజాగా ఆ వార్తలను నిజం చేస్తూ, అశ్వత్ మరిముత్తు దర్శకత్వంలోనే ఈ చిత్రం తెరకెక్కుతున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీతలు అనిబరివ్ ద్వయం స్టంట్స్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.









# సినీ ఇండస్ట్రీ మహిళలకు సేఫ్ కాదు

## 18 ఏళ్లకే చేదు అనుభవం.. సింగర్ సునీత సంచలన వ్యాఖ్యలు

సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్, మహిళల భద్రత వంటి అంశాలు ఎప్పటికప్పుడు చర్చనీయాంశంగా మారుతూనే ఉంటాయి. పలువురు నటీమణులు, గాయకులు, సాంకేతిక నిపుణులు గతంలో ఈ అంశాలపై తమ అనుభవాలను పంచుకున్నారు. తాజాగా ప్రముఖ సింగర్ సునీత చేసిన వ్యాఖ్యలు మరోసారి ఇండస్ట్రీలో మహిళల భద్రతపై చర్చకు దారితీశాయి. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సునీత, సినీ పరిశ్రమ మహిళలకు పూర్తిగా సురక్షితమైన ప్రదేశం కాదని స్పష్టం చేశారు. తాను ఇండస్ట్రీలో విజయవంతమైన మహిళ అయినప్పటికీ ఈ విషయాన్ని నిజాయితీగా చెబుతున్నానని పేర్కొన్నారు. సినీ ఇండస్ట్రీ మహిళలకు కచ్చితంగా సేఫ్ కాదు. నేను ఈ పరిశ్రమలో సక్సెస్‌ఫుల్ వుమెన్ అయినా కూడా ఇదే చెబుతున్నాను. బయటకు వచ్చి నాకు ఇలా జరిగింది, అలా జరిగింది అని చెప్పడం నాకు పెద్దగా ఇష్టం ఉండదు. ఎందుకంటే ఇది ఒక్కరి సమస్య కాదు. చాలా మంది ఎదుర్కొనే పరిస్థితి అని అన్నారు. ఇండస్ట్రీలో కొన్ని సందర్భాల్లో దోపిడీ, అసభ్య ప్రవర్తన వంటి సమస్యలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. తనకు కేవలం 18 ఏళ్ల వయసులోనే ఇలాంటి అసౌకర్యకర పరిస్థితి ఎదురైందని సునీత వెల్లడించారు. అయితే ఆ ఘటన గురించి మరిన్ని వివరాలు చెప్పడానికి ఆమె ఆసక్తి చూపలేదు. ఆ విషయాలను పదే పదే చర్చించడం నాకు ఇష్టం ఉండదు. అలాంటి చర్చలకు ముగింపు ఉండదు అని ఆమె అన్నారు. ఇండస్ట్రీలో కొంతమంది ఒకరి వద్ద చాలా గౌరవంగా ప్రవర్తిస్తే, మరొకరి వద్ద పూర్తిగా భిన్నంగా ప్రవర్తించే పరిస్థితులు ఉంటాయని సునీత వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి ఒకరి దగ్గర పెద్దమనిషిలా ప్రవర్తించవచ్చు. అదే వ్యక్తి మరొకరి వద్ద వేరేలా ప్రవర్తించవచ్చు అంటూ ఆమె పేర్కొన్నారు. మహిళల స్వేచ్ఛ, ఫెమినిజం గురించి కూడా సునీత తన అభిప్రాయాన్ని వెల్లడించారు. "మై బాడీ.. మై రైట్ అని మహిళలు చెబితే, హిస్ ఐస్.. హిస్ రైట్ అని మరో కోణం కూడా వస్తుంది. ఫెమినిజం అంటే ఏమిటి అనే అంశంపై కూడా చాలా చర్చ అవసరం అని అన్నారు. అలాగే పురుషులు, మహిళలు పూర్తిగా ఒకేలా ఉండరని, సమాజంలో కొన్ని అంశాలను తప్పుగా అర్థం చేసుకుంటున్నారని ఆమె అభిప్రాయపడ్డారు. సునీత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు ఆమె అభిప్రాయాలకు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు ఆమె వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# అసలు నిజమేమిటో?



నటి త్రిష మరోమారు వార్తల్లో నిలిచింది. వివరాల్లోకి వెళ్తే.. తన సహచర నటుడు, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో ఆమె రిలేషన్‌పై గత కొన్ని నెలలుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తూనే ఉన్నాయి. వాటికి తగ్గట్టుగానే త్రిష ప్రవర్తన కూడా ఉండేది. అయితే.. తాజాగా త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో విజయ్‌ని అన్‌ఫాలో చేసిందంటూ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు విజయ్‌ని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అవ్వడంలేదని, అసలు ఫాలో అయితే కదా అన్‌ఫాలో చేసేది? అంటూ మరికొందరు నెటిజన్లు పైవార్తను ఖండిస్తూ కౌంటర్ పోస్టులు పెడుతున్నారు. ఇదిలావుంటే.. ఈ నెల 22న విజయ్ పుట్టినరోజు జరుపుకున్నారు. తమిళనాట సినీ, రాజకీయ ప్రముఖులంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టారు. సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలిపారు. కానీ త్రిష మాత్రం ఈసారి మౌనంగా ఉన్నది. ప్రతి ఏడాది విజయ్ పుట్టిన రోజున తప్పకుండా శుభాకాంక్షలు తెలిపే త్రిష ఈ ఏడాది మౌనంగా ఉండటం, ఇన్‌స్టాలో ప్రతి పుట్టిన రోజున ఆయనతో కలిసి దిగిన అరుదైన ఫొటోలను పంచుకునే త్రిష ఈసారి అలాంటి ప్రయత్నాలు చేయకపోవడం.. ఈ కారణాల వల్ల వీరిద్దరూ విడిపోయారనే ప్రచారం తమిళనాట వినిపిస్తున్నది. ఈ ప్రచారాన్ని ఖండిస్తూ కొందరు నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ఈ వ్యవహారంలో నిజానిజాలు నిగ్గు తేలాలంటే, త్రిషనే ఈ విషయంపై స్పందించాలి.

# కృష్ణాలయం చుట్టూ తిరిగే కథ



మహేంద్రన్, అంబికా వాణి జంటగా నటించిన చిత్రం 'వసుదేవసుతం'. వైకుంఠ్ బోను దర్శకుడు. ధనలక్ష్మి బాదర్ల నిర్మాత. జూలై 10న సినిమా విడుదల కానున్నది. మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఒరిస్సాలోని వాసుదేవుని ఆలయం చుట్టూ తిరిగే కథ ఇదని ట్రైలర్ చూస్తే తెలుస్తున్నది. ఆలయంలోని బ్రహ్మపదార్థం కోసం శత్రుమూకలు చేసే ప్రయత్నాలను అడ్డుకునే పాత్రలో హీరో మహేంద్రన్ కనిపించారు. 'ఆయుధం వస్తోంది.. దేవుడి అస్థిత్వాన్ని ప్రశ్నించే ఎవ్వడికీ ఈ భూమ్మీద బతికే హక్కు లేదు' అనే డైలాగ్.. ట్రైలర్ చివర్లో గరుత్మంతుడి షాట్ సినిమాపై ఆసక్తిని పెంచింది. అద్భుతమైన కంటెంట్‌తో వస్తున్న సినిమా ఇదని, ఇలాంటి సినిమాలో నటించడం నిజంగా తన అదృష్టమని హీరో మహేంద్రన్ అన్నారు. ఒరిస్సాలోని ప్రముఖ ఆలయం నేపథ్యంలో ఈ కథ రాసుకున్నట్టు దర్శకుడు వైకుంఠ్ బోను తెలిపారు. కథే ఈ చిత్రానికి ప్రాణమని, మణిశర్మ నేపథ్య సంగీతం, పాటలు సినిమాను మరో స్థాయిలో నిలబెట్టాయని ఆయన తెలిపారు.

## చరణ్‌లో పరిపూర్ణమైన
# నటుడ్ని చూశా



"పెద్ది' సినిమాను ఇంత పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇది అరుదైన సినిమా. చూసినంతసేపూ భావోద్వేగానికి లోనయ్యాను. ఆ పాత్రలు అనుభవించిన బాధని నేనూ అనుభవించాను. ఇది మట్టి కథ, మట్టి మనిషి కథ. ఆ జీవన విధానాలపై అవగాహన ఉన్నవాడు కాబట్టే బుచ్చిబాబు ఈ కథను అంతబాగా రక్తికట్టించగలిగాడు. పాత్రగా మారిపోయి అన్ని భావోద్వేగాలను తెరపై పలికించడం సామాన్యమైన విషయం కాదు. ఈ విషయంలో రామ్‌చరణ్‌ని చూసి తండ్రిగా గర్విస్తున్నా. తెరపై చరణ్ కనిపించలేదు. పెద్ది మాత్రమే కనిపించాడు. ఒక సంకల్పంతో, కఠోర శ్రమతో ముందుకెళ్లాడు కనుకే, తనకీ విజయం. తనలో పరిపూర్ణమైన నటుడ్ని చూశాను. అంతా నేషనల్ అవార్డు విన్నింగ్ పెర్ఫార్మెన్స్ అంటున్నారు. వస్తే ఆనందం. రాకపోయినా పర్లేదు. ప్రజల మెప్పుకు మించిన అవార్డు లేదు. 'గూండా' సినిమా టైమ్‌లో నా కష్టాన్ని చూసి మా నాన్న అనుభవించిన సంఘర్షణను 'పెద్ది' టైమ్‌లో నేనూ అనుభవించాను. 'పెద్ది'గా చరణ్ నటన చూసి పుత్రోత్సాహం పొందుతున్నాను' అని అతిథిగా విచ్చేసిన అగ్ర హీరో చిరంజీవి ఆనందం వెలిబుచ్చారు. రామ్‌చరణ్ హీరోగా రూపొందిన పానిండియా యాక్షన్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకటసతీశ్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 4న విడుదలై థియేటర్లలో ప్రదర్శితమవుతున్నది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ మీట్‌లో చిరంజీవి మాట్లాడారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ 'నాకెంతో సంతృప్తినిచ్చిన విజయం ఇది. ఇంతటి గొప్ప అనుభూతి నాకెప్పుడూ కలగలేదు. రామ్‌చరణ్‌ని మర్చిపోయి అంతా 'పెద్ది'నే గుర్తు పెట్టుకుంటారేమో అని భయమేస్తుంది. చివరికి మా అమ్మాయి క్లింకార కూడా నన్ను 'పెద్ది' అనే పిలుస్తున్నది. ఇంతటి అపూర్వమైన జ్ఞాపకాన్ని ఇచ్చిన బుచ్చిబాబుకి, మా టీమ్ మొత్తానికీ కృతజ్ఞతలు' అని తెలిపారు. ఇంకా అగ్ర దర్శకులు, సుకుమార్, అనిల్ రావిపూడితో పాటు చిత్రబృందమంతా పాల్గొన్నారు.

## నా గురించి
# నీకు తెలియాలి

విశ్వ, ఐశ్వర్య జంటగా నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'నా గురించి నీకు తెలియాలి' ఇటీవల ప్రారంభమైంది. వెంకటేష్ కలివెల దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని సంజన కలివెల నిర్మిస్తున్నారు. ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని, సంగీతానికి చాలా ప్రాధాన్యత ఉంటుందని, నేటి ట్రెండ్‌కు తగినట్లుగా రూపొందించబోతున్నామని దర్శకుడు తెలిపారు. ఈ నెలాఖరు నుంచి కోనసీమలోని అందమైన లొకేషన్లలో చిత్రీకరణ జరుపుతామని, సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను పూర్తి చేస్తామని నిర్మాత తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: ధర్మేంద్ర దివి, సంగీతం: వర్ధన్, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వెంకటేష్ కలివెల.



## చెన్నాడి జగన్మోహన్ రావు సేవలు ఆదర్శప్రాయం...!

**- సేవాభావమే ఆయన గుర్తింపు..!!**

**- రిటైర్డ్ అయినా సేవలోనే...చెన్నాడి జగన్మోహన్ రావుకు ఘన సన్మానం**

**- స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ : బొంగాని అశోక్ గౌడ్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) ఉద్యోగ విరమణ అనంతరం కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికై సేవలందిస్తున్న బోయినిపల్లి మండలంలోని స్తంభంపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చెన్నాడి జగన్ మోహన్ రావును గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడిగా విశిష్ట సేవలు అందించిన జగన్ మోహన్ రావు పదవీ విరమణ తర్వాత కూడా కరీంనగర్‌లోని రాంనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అంతేకాకుండా స్వగ్రామం స్తంభంపల్లి అభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.స్వచ్ఛ భారత్, ప్లాస్టిక్ నిర్మూలన వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడుతున్న ఆయన సేవలను గుర్తించి గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ పాలకవర్గం తరఫున శాలువాతో సత్కరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రగిరి అశోక్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు చిలుముల శ్రీమణి, కొట్టపల్లి రమ్యశ్రీ, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, అక్కనపల్లి మధు, గంగాధర గంగాజమున, చంద్రగిరి వెంకటేష్, ఎర్ర సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న కోడెల పంపిణీలో పారదర్శకతకు పెద్దపీట

**- కోడెలను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తిప్పాపూర్‌లోని దేవస్థానం గోశాలలో బుధవారం నిర్వహించిన ఉచిత కోడెల పంపిణీ కార్యక్రమంలో ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొని 120 జతల కోడెలను రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాజన్న ఆలయానికి కోడెను మొక్కుగా సమర్పించే సంప్రదాయం దేశంలోనే ప్రత్యేకమైనదని అన్నారు. భక్తులు సమర్పించే కోడెలను రైతులకు ఉచితంగా అందజేయడం ద్వారా వ్యవసాయానికి తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.పంపిణీ చేసిన కోడెల వినియోగంపై దేవాదాయ, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తారని తెలిపారు. కోడెలను ఇతర అవసరాలకు మళ్లించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లి గ్రామంలో 40 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక సదుపాయాలతో కొత్త గోశాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించిందని, త్వరలోనే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం చిన్న, సన్నకారు రైతులకు కోడెలను పంపిణీ చేస్తున్నామని, భవిష్యత్తులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల రైతులకు కూడా ఈ పథకాన్ని విస్తరిస్తామని చెప్పారు. రైతులు కోడెలను సంరక్షిస్తూ వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పశుసంవర్ధక, వ్యవసాయ, దేవాదాయ శాఖల సంయుక్త కమిటీ పరిశీలించిన అనంతరం అర్హులకు కోడెలను అందజేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా భావించి కోడెలను సక్రమంగా సంరక్షించాలని రైతులకు సూచించారు. పంపిణీ అనంతరం కూడా అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె.ఎస్.బి. కుమారి, దేవస్థానం ఈఓ రమాదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

**జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) మెదక్ జిల్లాలో ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్ అధికారులకు సూచించారు. బుధవారం మాత శిశు సంరక్షణ దవాఖానలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లాలో 0–5 సంవత్సరాల పిల్లలు 75,496 మంది ఉండగా, వారి కోసం 457 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొబైల్, ట్రాన్సిట్ టీమ్‌లతో పాటు 1,828 మంది వైద్య సిబ్బంది విధుల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.జిల్లాలో 125 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి 657 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. ఒక్క చిన్నారి కూడా తప్పిపోకుండా 100 శాతం పోలియో చుక్కలు వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ విద్యారంగంలో మరో మైలురాయి..

**- అత్యాధునిక వసతులతో అల్ఫోర్స్ పాఠశాల ప్రారంభం**

**- విద్యే విజయానికి మార్గం**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్**

**- నాణ్యమైన విద్య అందించడమే మా లక్ష్యం**

**- ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత : డా. నరేందర్ రెడ్డి**






వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణం విద్యారంగంలో మరో కీలక అడుగు ముందుకు వేసింది. అయ్యప్ప టౌన్‌షిప్‌లో అత్యాధునిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన అల్ఫోర్స్ పాఠశాల బుధవారం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో పాటు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సంయుక్తంగా పాఠశాలను ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేడుకలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, విద్య అనేది ప్రతి విద్యార్థి జీవితాన్ని మలిచే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన ఉంటే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. నేటి సమాజంలో విద్యతో పాటు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం కూడా అత్యంత అవసరమని వివరించారు. విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత 36 సంవత్సరాలుగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 60కు పైగా విద్యాసంస్థల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన ఘనత తమ సంస్థకు దక్కిందన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.వేములవాడలో ప్రారంభమైన ఈ పాఠశాల ప్రాంతీయ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కీలక కేంద్రంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యాధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన విధానాలు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, విశాలమైన క్రీడా మైదానాలు, విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు, ఆధునిక ల్యాబ్‌లు వంటి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, డాక్టర్ నరేందర్ రెడ్డి నాయకత్వంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నాయని కొనియాడారు. కేవలం పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా మార్గనిర్దేశం చేస్తున్నారని ప్రశంసించారు. విద్యా రంగంలో అల్ఫోర్స్ చేపడుతున్న కార్యక్రమాలు ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి, సామాజిక బాధ్యత, విద్య ప్రాముఖ్యత వంటి అంశాలపై నిర్వహించిన నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను అలరించాయి. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల పూలతో, ఆకర్షణీయ అలంకరణలతో తీర్చిదిద్దడంతో వేడుక పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కౌన్సిలర్ కే. శ్రీనివాస్, పీఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యుడు సంది తిరుపతి రెడ్డి,దయ్యాల రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.విద్యా నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఏర్పాటు చేసిన అల్ఫోర్స్ పాఠశాల వేములవాడతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలను అందించే కేంద్రంగా మారనుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రారంభించిన "ఛాత్రోన్ కి గూంజ్" ఉద్యమానికి మద్దతు ర్యాలీ, నిరసన కార్యక్రమం నిర్వహించిన

**మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్ద చింతకుంట వద్ద ఏఐసీసీ టీపిసిసి ఆదేశాల మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రారంభించిన చాత్రోన్ కి గూంజ్ కార్యక్రమానికి మద్దతు ర్యాలీ నిరసన కార్యక్రమం తెలిపిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, తరచూ జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలు, నియామక ప్రక్రియల్లో జాప్యాలు లక్షలాది మంది విద్యార్థులు, ఉద్యోగార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థులు కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతుంటే, పేపర్ లీకేజీల కారణంగా వారి శ్రమ వృథా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలి డిమాండ్ చేశారు.ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ ఉద్యోగాల భర్తీపై స్పష్టమైన విధానాన్ని అమలు చేయడం లేదని ఆరోపించారు.యువత గొంతుకే దేశ భవిష్యత్తు ఛాత్రోన్ కి గూంజ్ విజయవంతం కావాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, మెదక్ జిల్లా కార్యదర్శి రవీందర్ యాదవ్, నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మాత్,నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్, సర్పంచులు పద్మావతి అశోక్ గౌడ్, ఉదయ్ కుమార్, నాయకులు పాషా, సుధీర్ కుమార్ గౌడ్,నరేష్, సురేష్ గౌడ్, మోహన్ దాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ వి ఐ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొనారు.

## మెదక్ జిల్లాలో విద్య సౌకర్యాలను మెరుగు పరచాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) జిల్లా లో విద్య సౌకర్యాలు మరింత మెరుగు పడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి జిల్లా విద్య అధికారి రాజు, మండల విద్య అధికారులు,స్పెషల్ ఆఫీసర్లు, విద్య అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా అవకాశాలు మెరుగు కోసం ప్రత్యేక అధికారులను నియమించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లా లో విద్య సౌకర్యాలు మరింత మెరుగు పరచడం కోసం ప్రత్యేక అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాల , కేజీబీవీ, మోడల్ స్కూల్, యు ఆర్ ఎస్ పాఠశాలల్లో, పెండింగ్ పనులు, మౌలిక వసతుల కోసం నిరంతరం పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించి జిల్లాలో నాణ్యత గల విద్యను అందించడం కోసం పాటుపడాలన్నారు. ప్రత్యేక అధికారులు ఇచ్చిన నివేదికల ప్రకారం సమస్యలు ఉన్న ప్రభుత్వం విద్య సంస్థలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటింటికీ ఓటరు నమోదు ఫారాల పంపిణీ



వేములవాడ (ప్రశ్న న్యూస్) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా జూన్ 25 ( నేడు గురువారం) నుంచి బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయనున్నట్లు ఏఈఆర్‌వో, తహసీల్దార్ తెలిపారు. ప్రతి ఓటరు తన ఫోటోను సిద్ధంగా ఉంచుకొని ఫారాన్ని నింపి జూలై 24లోగా బీఎల్‌వోకు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబోరని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారిన వారు, డబుల్ ఓట్లు ఉన్న వారి పేర్లను మాత్రమే తొలగిస్తామని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అవసరమైన పత్రాలను మాత్రమే బీఎల్‌వోకు చూపించాలని, కుటుంబంలోని ప్రతి ఓటరు ఫోటో తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు.

## మన ఊరిలో మన బడి ఉండగా...! మరో బడి ఎందుకు దండగా...!!

**- ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి**

**- అధిక ఫీజుల భారం వద్దు - ప్రభుత్వ బడులను ఆదరించండి**

**- విలాసాగర్ సర్పంచ్ : ఏనుగుల కనుకయ్య**

**- "ప్రైవేట్ బడులు వద్దు - సర్కారు బడులే ముద్దు" నినాదంతో ప్రైవేట్ బడి బస్సును అడ్డుకున్న గ్రామస్తులు**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఏనుగుల కనుకయ్య ఆధ్వర్యంలో "ప్రైవేట్ బడులు వద్దు.. సర్కారు బడులే ముద్దు" అనే నినాదంతో గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన కొన్ని ప్రైవేట్ పాఠశాలల బస్సులను నిలిపివేసి, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సౌకర్యాలు, నాణ్యమైన విద్య గురించి వివరించారు.ఇటీవల నిర్వహించిన గ్రామసభలో బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన విషయాన్ని సర్పంచ్ గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉండటంతో పాటు ఆధునిక బోధనా విధానాలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కోసం అధిక ఫీజులు చెల్లించి కుటుంబాలు ఆర్థిక భారం మోసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో ప్రతిభ చాటుతున్నారని, సర్కారు బడులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామంలోనే మంచి ప్రభుత్వ పాఠశాల అందుబాటులో ఉన్నప్పుడు ఇతర ప్రాంతాల పాఠశాలల కోసం వెతకాల్సిన అవసరం లేదని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, అంగన్‌వాడీ సిబ్బంది, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మిడ్ మానేరు సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ విఫలం

**- 30 నెలల్లో చేయని పని 3 రోజుల్లో చర్చకు వచ్చింది**

**- బీఆర్ఎస్ నిరసలతోనే ముంపు గ్రామాల సమస్యలపై కదిలిన ప్రభుత్వం**

**- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు : కత్తెరపాక కొండయ్య**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంపై బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య విమర్శలు చేశారు. ముంపు గ్రామాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు 30 నెలలు గడిచినా చర్యలు తీసుకోలేదని అన్నారు.మూడు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో కలిసి మిడ్ మానేరు ప్రాంతాన్ని సందర్శించిన బీఆర్ఎస్ నాయకుల నిరసనల నేపథ్యంలోనే జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిగాయని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిడ్ మానేరు జలాశయం నిండుగా ఉండి రైతులకు సాగు, తాగునీటి అవసరాలు తీరేవని, ప్రస్తుతం 27 టీఎంసీల సామర్థ్యం ఉన్న జలాశయంలో కేవలం 6 టీఎంసీల నీరు మాత్రమే ఉండటం ఆందోళనకరమన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే వరకు తాము ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్,నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కెనపల్లి కర్ణాకర్, కమల్ గౌడ్, బోయిని రాజు, కన్నం సాగర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 111 నిబంధనలు చెత్తబుట్టలోకి

## అక్రమంగా పల్లవి స్కూల్ భారీ భవనం నిర్మాణం

- అధికారుల మౌనానికి అర్థమేంటి.?
- విద్యాసంస్థల పేరుతో నిబంధనలకు తూట్లు
- రాజకీయ నాయకుల అండ అంటూ అధికారుల దోబూచులాట
- పల్లవి స్కూల్ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని స్థానికుల విన్నపం








శంషాబాద్(ప్రశ్న న్యూస్) చట్టాలు సామాన్య ప్రజల కోసమేనా.? రాజకీయ అండదండలు, అధికారుల సహకారం ఉంటే ప్రభుత్వ జీవోలు కూడా కాగితాలకే పరిమితమవుతాయా.? అనే ప్రశ్నలు ప్రస్తుతం శంషాబాద్ రెవెన్యూ పరిధిలో జీవో 111 పరిస్థితి చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ కీలక నిబంధనలైన జీవో 111ను పూర్తిగా పక్కనపెట్టి అక్రమంగా భారీ స్కూల్ భవనం నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యాసంస్థ పేరిట జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణంపై సంబంధిత శాఖలు ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం అనేక లంచాలే కారణమన్న అనుమానాలకు తావిస్తోంది.

### జీవో 111 ఉల్లంఘనలపై ఎందుకీ మౌనం.?

పర్యావరణ పరిరక్షణ, నీటి వనరుల సంరక్షణ లక్ష్యంగా అమలులోకి వచ్చిన జీవో 111 నిబంధనలను ఉల్లంఘిస్తూ భారీ భవనం నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమతులు ఉన్నాయా.? భవన నిర్మాణం చట్టబద్ధమేనా.? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు.? ఇప్పటివరకు ఎన్ని నోటీసులు ఇచ్చారు.? మరి నోటీసులు ఇచ్చిన తరువాత ఎందుకు కూల్చివేతలు చేయలేదు.? అధికారులకు తెలియకుండా నిర్మాణం ఎలా జరిగింది.? తెలిసి జరిగితే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు.? నిర్మాణం వెనుక ఏ అధికారి హస్తం ఉంది.? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పంచాయతీ రాజ్ అధికారులు మాత్రం ఇప్పటి వరకు స్పందించకపోవడం విమర్శలకు దారితీస్తోంది.

### పంచాయతీరాజ్ అధికారులు సహకరించారా.?

ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి పంచాయతీరాజ్ సెక్రెటరీ జ్యోత్స్న, ఎంపీఓ రమేష్ అధికారుల పాత్రపై కూడా ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులను అడ్డుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించారని స్థానికులు మండిపడుతున్నారు.

### అధికారుల నిర్లక్ష్యమా.? లేక లంచాలే కారణమా.?

ఈ స్కూల్ భవన నిర్మాణం వెనుక భారీ స్థాయిలో అవినీతి అక్రమాలు జరిగినట్లు అన్ని విభాగాల అధికారులకు భారీగా లంచాలు అందినట్లు సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అందుకోసమే నిబంధనలకు విరుద్ధంగా అనుమతులను జారీ చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. పంచాయతీరాజ్, విద్యాశాఖ, విద్యుత్ శాఖ అధికారులు భారీగా అవినీతికి పాల్పడ్డాట్లు స్థానికులు చర్చించుకుంటున్నారు.

### విద్యుత్ కనెక్షన్ ఎలా ఇస్తారు.?

జీవో 111 నిబంధనలకు విరుద్ధంగా నిర్మించబడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భవనానికి విద్యుత్ శాఖ కనెక్షన్లు మంజూరు చేస్తుందా.? అన్ని చట్టబద్ధ అనుమతులు పరిశీలించిన తర్వాతే విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తారా.? అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. చట్టాలను అతిక్రమించిన నిర్మాణాలకు ప్రభుత్వ శాఖలు సేవలు అందిస్తే నిబంధనల విలువ ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### రాజకీయ అండతో చట్టాలు నిర్వీర్యమా.?

రాజకీయ నాయకుల అండదండలు ఉంటే చట్టాలు పనిచేయవా.? సామాన్య ప్రజలకు ఒక న్యాయం, రాజకీయ పలుకుబడి ఉన్నవారికి మరో న్యాయమా.? అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాల విషయంలో అధికారులు చూపుతున్న మౌనం అవినీతికి నిదర్శనమని విమర్శిస్తున్నారు.నిబంధనలు తుంగలో తొక్కి జీవో 111 లో నిర్మించిన భారీ అక్రమ నిర్మాణ విషయంపై సంబంధిత శాఖలు వెంటనే స్పందించి భవన నిర్మాణానికి సంబంధించిన అన్ని అనుమతులను ప్రజల ముందుంచాలని ఫైర్ బ్రాండ్ రిపోర్టర్స్ డిమాండ్ చేశారు. జీవో 111 నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులైన అన్ని విభాగాల అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే నిర్మాణానికి సహకరించిన అధికారుల పాత్రపై కూడా సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు.

### జీవో 111 అక్రమాలపై అధికారులు సమాధానం చెప్పాల్సిందే..

ప్రభుత్వ జీవోలను గౌరవించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు వాటి అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రజలకు ఎలాంటి సందేశం వెళ్తుంది.? చట్టాల పరిరక్షణ బాధ్యత ఎవరిది.? అనే ప్రశ్నలకు ప్రభుత్వం, అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఫైర్ బ్రాండ్ రిపోర్టర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలు, అవినీతి ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పారదర్శక విచారణ జరిపి నిజాలను వెలుగులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

# జోనల్ కమిషనర్ అండ ఉంది..
# నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు

## కాప్రా సర్కిల్‌లో పెండింగ్ అసెస్‌మెంట్ ఫైళ్లు అధికారుల నిర్లక్ష్యమా.?

- నెలల తరబడి పెండింగ్‌లో అసెస్‌మెంట్ దరఖాస్తులు
- కింది స్థాయి ఉద్యోగులను దూషిస్తూ ఫైళ్లు నిలిపివేస్తున్నారని ఆరోపిస్తున్న బాధితులు
- కాప్రా ఏఎంసీ సురేష్ రెడ్డి వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారుల డిమాండ్






కాప్రా (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్‌లో అసెస్‌మెంట్ ఫైళ్ల పెండింగ్ వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇంటి పన్ను అసెస్‌మెంట్, నూతన నిర్మాణాలకు సంబంధించి పన్ను నమోదు, పేరు మార్పులు, ఇతర రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు నెలల తరబడి కార్యాలయాల్లో పేరుకుపోతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

దరఖాస్తుదారుల ఆరోపణల ప్రకారం, కాప్రా ఏఎంసీ సురేష్ రెడ్డి వద్దకు వెళ్లిన ఫైళ్లు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంటున్నాయని, పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదని చెబుతున్నారు. కొంతమంది దరఖాస్తుదారులు, సిబ్బంది చెబుతున్న వివరాల ప్రకారం, "జోనల్ కమిషనర్ అండ ఉంది.. నన్ను ఎవ్వరూ ఏమీ చేయలేరు" అంటూ ఏఎంసీ వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

### నెలలుగా పేరుకుపోతున్న ఫైళ్లు..

కాప్రా సర్కిల్ పరిధిలో ఇంటి పన్ను అసెస్‌మెంట్‌కు సంబంధించిన దరఖాస్తులు వందల సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని సమాచారం.

కొత్తగా ఇళ్లు నిర్మించిన వారు, కొనుగోలు చేసిన ఆస్తులకు పేరు మార్పులు కోరిన వారు, బ్యాంకు రుణాల కోసం అసెస్‌మెంట్ నంబర్ల అవసరం ఉన్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫైళ్లు పూర్తయినా, చివరి ఆమోదం కోసం వేచి చూస్తూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కింది స్థాయి ఉద్యోగులపై ఆగ్రహం.?

కాప్రా సర్కిల్‌కార్యాలయంలో పనిచేసే కొంతమంది ఉద్యోగులు సైతం ఒత్తిడికి గురవుతున్నారని తెలుస్తోంది. ఫైళ్ల గురించి ప్రశ్నించినప్పుడు కింది స్థాయి సిబ్బందిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వారిని అవమానించే విధంగా మాట్లాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఉద్యోగుల్లో కూడా అసంతృప్తి పెరుగుతోందని సమాచారం.

ప్రజల పనులు పక్కన.. అధికారుల

### ఇంత బాధ్యతారాహిత్యం ఎందుకు.?

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కార్యాలయాలు, అధికారుల వ్యక్తిగత ఆధిపత్యానికి వేదికలుగా మారుతున్నాయా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పారదర్శక పాలన, వేగవంతమైన సేవలపై దృష్టి పెడుతున్న సమయంలో, కొన్ని కార్యాలయాల్లో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు."ప్రతి చిన్న పనికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అధికారులు సమయానికి స్పందించకపోవడంతో బ్యాంకు రుణాలు కూడా ఆగిపోతున్నాయి. మాకు ఎవరి అండలు అవసరం లేదు. నిబంధనల ప్రకారంమాఫైళ్లనుపరిష్కరించాలి"అని బాధితులు చెబుతున్నారు.

### ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేదా.?

కాప్రా సర్కిల్‌లో ఫైళ్ల పెండింగ్ అంశంపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ సరిగా లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాల్సిన కార్యాలయాలు ఆలస్యాలకు కేంద్రాలుగా మారితే ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.అసెస్‌మెంట్ ఫైళ్ల పెండింగ్ కారణంగా ప్రభుత్వానికి రావాల్సిన పన్ను ఆదాయం కూడా ఆలస్యమవుతోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొత్త భవనాలకు పన్ను నమోదు ఆలస్యమైతే ఖజానాకు చేరాల్సిన ఆదాయం వాయిదా పడే పరిస్థితి ఏర్పడుతుందని చెబుతున్నారు.

### ఉన్నతాధికారు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

కాప్రా ఏఎంసీ సురేష్ రెడ్డి వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని అసెస్‌మెంట్ ఫైళ్లను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిష్కరించాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని, నిర్లక్ష్యం నిరూపితమైతే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజలకు సమయానికి సేవలు అందించడం ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యత. ఏ అధికారి అయినా నిబంధనలకు లోబడి పనిచేయాల్సిందే కానీ, వ్యక్తిగత అహంకారం లేదా అధికార దుర్వినియోగానికి ఆస్కారం ఉండకూడదని పౌరసంఘాలు పేర్కొంటున్నాయి. కాప్రా సర్కిల్‌లో పెండింగ్ అసెస్‌మెంట్ ఫైళ్ల వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు ప్రజల్లో ఆసక్తికరంగా మారింది.

## ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఆహ్వానం

- స్వయంగా లేఖ రాసిన ఇరాన్ అధ్యక్షుడు!



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరుకావాలని భారత ప్రధాని మోదీని ఇరాన్ ఆహ్వానించినట్లు సమాచారం. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాసినట్లు తెలుస్తోంది. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. భారత్ ఇప్పటివరకు ఇరాన్–అమెరికా ఉద్రిక్తతల విషయంలో శాంతి, చర్చల ద్వారానే పరిష్కారం కావాలని తన వైఖరిని కొనసాగిస్తోంది. ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జులై 4న ప్రారంభం కానున్నాయి. పలు దశల్లో జరిగే నివాళి కార్యక్రమాల అనంతరం జులై 9న ఆయన స్వస్థలమైన మష్హాద్‌లో ఖననం చేయనున్నారు. తెహ్రాన్, ఖోమ్ నగరాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరిలో జరిగిన అమెరికా–ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీ మరణించినట్లు ఇరాన్ ప్రకటించింది. దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌కు సుప్రీం లీడర్‌గా సేవలందించారు. అంత్యక్రియలకు కోట్ల సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తరపున కూడా ప్రతినిధి బృందం హాజరుకానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇరాన్ అధ్యక్షుడు తనను కూడా ఆహ్వానించారని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు.

## సూపర్ కంప్యూటర్ల రేసులో
## చైనా మళ్లీ నంబర్ వన్

- అమెరికాను వెనక్కి నెట్టిన 'లైన్‌షైన్'



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సూపర్ కంప్యూటర్ల రంగంలో చైనా మరోసారి సత్తా చాటింది. దాదాపు దశాబ్దం తర్వాత మళ్లీ ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్ కంప్యూటర్‌ను ఆవిష్కరించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన అంతర్జాతీయ సూపర్ కంప్యూటింగ్ కాన్ఫరెన్స్‌లో విడుదల చేసిన 'టాప్ 500' జాబితాలో చైనాకు చెందిన 'లైన్‌షైన్' సిస్టమ్ మొదటి స్థానంలో నిలిచింది. దీంతో ఇప్పటివరకు టాప్‌లో ఉన్న అమెరికాకు చెందిన 'ఎల్ క్యాపిటన్' రెండో స్థానానికి పడిపోయింది. షెన్‌జెన్‌లోని నేషనల్ సూపర్‌కంప్యూటింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ లైన్‌షైన్ సిస్టమ్, సెకనుకు 2.198 ఎగ్జాఫ్లాప్‌ల వేగాన్ని నమోదు చేసింది. అమెరికాలోని లారెన్స్ లివర్‌మోర్ నేషనల్ ల్యాబొరేటరీలో ఉన్న ఎల్ క్యాపిటన్ (1.809 ఎగ్జాఫ్లాప్‌లు) కంటే ఇది సుమారు 20–22 శాతం అధికం. 2017లో సన్‌వే టైహులైట్ తర్వాత, చైనా ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలవడం ఇదే తొలిసారి. మూడేళ్ల తర్వాత ఈ జాబితాలో అడుగుపెట్టిన చైనా, నేరుగా నంబర్ వన్ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం.

### సొంత టెక్నాలజీతో సత్తా

అమెరికా టెక్నాలజీ ఆంక్షలు ఎదుర్కొంటున్న తరుణంలో, ఈ లైన్‌షైన్ సూపర్ కంప్యూటర్‌ను పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో నిర్మించడం చైనా సాధించిన అతిపెద్ద విజయంగా భావిస్తున్నారు. ఇందులో కస్టమ్ ఆర్మ్ వీ9 ఆధారిత లింగ్‌కున్ ఎల్‌ఎక్స్2 సీపీయూలు, సొంత ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ, కైలిన్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను ఉపయోగించారు. ఇందులో 1.37 కోట్ల కోర్ లు ఉన్నాయి. వాతావరణ మార్పుల అంచనా, ఇంజినీరింగ్, డ్రగ్ డిస్కవరీ, ఏఐ వంటి కీలక రంగాల్లో పరిశోధనలకు ఈ సూపర్ కంప్యూటర్ సేవలు అందిస్తుంది. అయితే, ఈ టాప్ 500 జాబితా కేవలం సంప్రదాయ కంప్యూటింగ్ పనుల వేగాన్ని మాత్రమే కొలుస్తుందని, ఆధునిక ఏఐ సామర్థ్యానికి ఇది సరైన కొలమానం కాదని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ, దేశీయ టెక్నాలజీతో చైనా ఈ ఘనత సాధించడం విశేషం.

## ముంబైని ముంచెత్తిన కుండపోత వర్షం



**ముంబై,(ప్రశ్న న్యూస్)** ఆలస్యంగానైనా ముంబైను పలకరించిన రుతుపవనాలు తొలిరోజే నగరాన్ని అతలాకుతలం చేశాయి. రాత్రంతా కురిసిన కుండపోత వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయంమయ్యాయి. దీనికితోడు, ముంబైలో రుతుపవనాల కోసం తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని, నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తామని మేయర్ రితూ తావడే ప్రకటించిన కొద్దిసేపటికే, అది కూడా ఆమె కళ్లెదుటే ఒక కార్మికుడు మ్యాన్‌హోల్‌లో పడిపోవడం పాలనాయంత్రాంగం వైఫల్యాన్ని ఎత్తిచూపింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, పౌర సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి అతడిని సురక్షితంగా బయటకు తీయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారుఈ ఘటనకు కొద్ది నిమిషాల ముందు గాంధీ మార్కెట్ వద్ద మేయర్ రితూ తావడే మాట్లాడుతూ.. నగరంలో పంపులన్నీ పనిచేస్తున్నాయని, రోడ్లు శుభ్రంగా ఉన్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. నాలాల శుభ్రపరిచే పనులు దాదాపు పూర్తయ్యాయని, విమర్శలు చేస్తున్న వారు ఈ రోజు ఇళ్లలో కూర్చున్నారని ఆమె వ్యాఖ్యానించారు. అయితే, ఆమె ప్రకటనకు భిన్నంగా వాస్తవ పరిస్థితి కనిపించింది.సాధారణంగా జూన్ 10న ప్రవేశించాల్సిన రుతుపవనాలు ఈసారి 13 రోజులు ఆలస్యంగా ముంబైకి చేరాయి. రాత్రిపూట కురిసిన భారీ వర్షానికి నగరం గడిచిన 24 గంటల్లో (ఉదయం 8 గంటల వరకు) సగటున 195 మిల్లీమీటర్ల వర్షపాతాన్ని నమోదు చేసింది. పశ్చిమ శివారు ప్రాంతాల్లో 208 మి.మీ., తూర్పు శివారు ప్రాంతాల్లో 167 మి.మీ. వర్షపాతం నమోదైంది. దీంతో అంధేరి సబ్‌వే, హింద్‌మాతా, కింగ్స్ సర్కిల్ వంటి ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. ఉదయం వేళ ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.భారీ వర్షాల కారణంగా సబర్బన్ రైలు సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగింది. రైళ్లు ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. సెంట్రల్ రైల్వే ట్రాన్స్–హార్బర్ లైన్‌లో తుర్భే, కోపర్‌ఖైరానే స్టేషన్ల మధ్య నీటి ప్రవాహం కారణంగా ట్రాక్ కుంగిపోవడంతో థానే, వాషీ/పన్వేల్ మధ్య సర్వీసులు నిలిచిపోయాయి.ఇదిలా ఉంటే.. పాలకపక్షమైన శివసేనకు చెందిన ఎమ్మెల్సీ మనీషా కయాండే సైతం నగర పాలక సంస్థ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నాలాలను మరింత సమర్థవంతంగా శుభ్రం చేయాలని, ఎండిన వ్యర్థాలను తొలగించి నీరు నిలిచిపోకుండా చూడాలని సూచించారు. ఇది రాజకీయాలకు సమయం కాదని, ప్రజల సమస్యలను పరిష్కరించడం ముఖ్యమని ఆమె హితవు పలికారు. రానున్న 24 గంటల్లో మరిన్ని వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో సహాయక బృందాలు అప్రమత్తంగా ఉన్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.no : 12-13-1282, Flat No : 407, Mehtab Arcade, Tarnaka Main Road, Opp.Ganesh Temple, Secunderabad - 500017, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588